K. YUGANDHAR SHETTY
Cell: 9848823838
7207047149
VASAVI EXPRESS
INTERNATIONAL COURIERS & LOGISTICS
E-mail: yuga792@gmail.com
# 7-1-61/8, Daram Karam Road, Beside GHMC Ground, Ameerpet, Hyderabad - 500016, T.S., INDIA

# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

సంపుటి: 3 సంచిక: 209, పేజీలు - 09
సోమవారం, అక్టోబర్ 30, 2023 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

MAHESH KUMAR KOVURY
CELL:9885824338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MEN'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,
CHATRINAKA

## కామారెడ్డిపై కాంప్రమైజ్

### - రంగంలోకి కేటీఆర్





**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో మూడోసారి ముఖ్యమంత్రి కావాలని కలలు కంటున్నారు కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు. ఈమేరకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. విపక్షాలకన్నా ముందే అభ్యర్థులను ప్రకటించి, మేనిఫెస్టో విడుదల చేసి ప్రచారంలో దూసుకుపోతున్నారు. అయితే ఈసారి గజ్వేల్‌తోపాటు, కామారెడ్డి నుంచి కూడా బరిలో దిగాలని కేసీఆర్ నిర్ణయించారు. గజ్వేల్ నుంచి ఈసారి కేసీఆర్‌పై పోటీ చేస్తానని హుజూరాబాద్ ఎమ్మెల్యే, బీజేపీ ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్ ప్రకటించారు. ఈటల భయమా లేక మరేదైనా కారణమా తెలియదు కానీ, ఈసారి గజ్వేల్‌తోపాటు, కామారెడ్డి నుంచి బరిలో దిగాలని కేసీఆర్ నిర్ణయించారు.

#### అక్కడ పోటీకి వేరే లెక్కుందట

ఇదిలా ఉండగా, ఇటీవల గజ్వేల్ నియోజకవర్గ నాయకులతో కేసీఆర్ సమావేశమయ్యారు. తాను గజ్వేల్‌ను విడిచి కామారెడ్డి పోతున్నట్లు జరుగుతున్న ప్రచారాన్ని ఖండించారు. తాను ఎక్కడికీ వెళ్లనని క్లారిటీ ఇచ్చారు. మరి కామారెడ్డిలో ఎందుకు పోటీ చేస్తున్నారంటే మొదట గంపా గోవర్దన్ కోరారని చెప్పారు. కానీ, ఇప్పుడు కామారెడ్డిలో పోటీకి వేరే లెక్క ఉందని ప్రకటించారు. దీంతో కూతురును నిజామాబాద్ పార్లమెంట్ నుంచి గెలిపించేందుకే కేసీఆర్ ఈ ఎత్తు వేసి ఉంటారని విశ్లేషకులు భావిస్తున్నారు. మరోవైపు కామారెడ్డి మాస్టర్‌ప్లాన్‌పై ఇప్పటికే గుర్రుగా ఉన్న రైతులు కేసీఆర్‌ను ఓడించాలని నిర్ణయించుకున్నారు.

#### 100 నామినేషన్లు వేయాలని

మాస్టర్‌ప్లాన్‌తో తమకు నష్టం చేసిన ప్రభుత్వం, తమ గోడు పట్టించుకోకపోగా ఇప్పుడు ఏకంగా ముఖ్యమంత్రి కేసీఆర్ తమ నియోజకవర్గం నుంచి పోటీకి దిగడంపై రైతుల్లో అనుమానాలు, ఆందోళనలు

6లో ▶

## కేరళలో బాంబు పేలుడు

### - ఢిల్లీ, ముంబై నగరాల్లో హై అలర్ట్

- కేరళలో బాంబు పేలుడుతో అప్రమత్తమైన అధికారులు
- ఢిల్లీ, ముంబై నగరాల్లో హై అలర్ట్ ప్రకటించిన ప్రభుత్వం
- రద్దీగా ఉండే ప్రాంతాల్లో భద్రత కట్టుదిట్టం



**తిరువనంతపురం (ప్రశ్న న్యూస్)** ఆదివారం కేరళలో జరిగిన బాంబు పేలుడు దేశవ్యాప్తంగా తీవ్ర సంచలనం అయింది. ఓ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన ఈ పేలుడులో ఒకరు మృతి చెందగా 40 మందికిపైగా తీవ్ర గాయపడ్డారు. ఈ క్రమంలోనే దేశంలోని ప్రముఖ నగరాల్లో భద్రతా బలగాలు అప్రమత్తం అయ్యాయి. కేరళ బాంబు పేలుళ్ల ఘటనతో దేశ రాజధాని ఢిల్లీతోపాటు ముంబయిలో పోలీసులు అలర్ట్ అయ్యారు. ఈ నేపథ్యంలోనే ఆ రెండు నగరాల్లో పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు. పేలుళ్లు జరగడంతో రద్దీగా ఉండే ప్రాంతాల్లో మరింత భద్రతను ఏర్పాటు చేసినట్లు ఢిల్లీ పోలీసులు తెలిపారు. ఇక ఇజ్రాయెల్ హమాస్ మధ్య జరుగుతున్న యుద్ధం కారణంగా ముంబైలోని యూదుల కేంద్రమైన చాబాద్ హౌస్ వద్ద ఇప్పటికే భద్రతను పెంచారు. ప్రస్తుతం దేశంలో పండుగల సీజన్, వన్డే ప్రపంచకప్‌కు

6లో ▶

## కళ్లు తెరిపిద్దాం..
## నిజం గెలవాలి నిరసన

- స్కిల్ కేసులో చంద్రబాబు అరెస్ట్
- 'కళ్లు తెరిపిద్దాం' అంటూ టీడీపీ నిరసనలు
- రాత్రి 7 గంటల నుంచి 7.05 గంటల వరకు కళ్లకు గంతలు కట్టుకుని ప్రదర్శన




అమరావతి (ప్రశ్న న్యూస్) టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్టుకు నిరసనగా, ఆయనకు మద్దతు తెలుపుతూ ' కళ్ళు తెరిపిద్దాం' అనే పేరుతో ఆ పార్టీ మరో కార్యక్రమాన్ని నిర్వహించింది. టీడీపీ జాతీయ

6లో ▶

## అన్ని పార్టీల టార్గెట్ బీజేపీనే

- కరీంనగర్ లో మీడియాతో మాట్లాడిన బండి సంజయ్
- కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం ఎప్పుడూ కలిసే ఉంటాయని వెల్లడి
- కాంగ్రెస్ భవిష్యత్తు కేసీఆర్ పై ఆధారపడి ఉందని వ్యాఖ్యలు
- అందుకే కాంగ్రెస్ నేతలు ఆందోళన చెందుతున్నారని వ్యంగ్యం



6లో ▶

## విజయనగరంలో
## ఘోర రైలు ప్రమాదం

- రాయగడ్ ట్రైన్‌ను ఢీకొట్టిన పలాస ఎక్స్‌ప్రెస్
- విజయనగరం జిల్లాలో ఘోర రైలు ప్రమాదం
- ఓవర్ హెడ్ కేబుల్ తెగిపోవటంతో ప్రమాదం
- ప్యాసింజర్ రైలును వెనుక నుంచి ఢీకొట్టిన పలాస ఎక్స్ ప్రెస్



**విజయనగరం (ప్రశ్న న్యూస్)** విజయనగరం జిల్లాలోని కొత్తవలస మండలం అలమండ– కంతకపల్లి వద్ద ఘోర రైలు ప్రమాదం సంభవించింది. విశాఖపట్నం– రాయగడ్ ప్యాసింజర్ రైలు ను పలాస ఎక్స్ ప్రెస్ వెనుక నుంచి ఢీకొట్టటంతో ఈ ప్రమాదం సంభవించింది. ఆదివారం రోజు ఏడు నుంచి 8 గంటల మధ్యలో సిగ్నల్ లేకపోవటంతో అలమండ– కంతకపల్లి వద్ద రాయగడ ప్యాసింజర్ రైలు పట్టాలపై నిలిచిపోయింది. అయితే అదే సమయంలో వచ్చిన పలాస ఎక్స్‌ప్రెస్ రాయగడ్ రైలును వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. దీంతో రాయగడ ప్యాసింబర్ రైలులోని వెనుక మూడు బోగీలు పట్టాలు తప్పటమే కాకుండా అందులోని రెండు బోగీలు పక్కనే ఉన్న గూడ్స్ ట్రైన్ మీదికి దూసుకెళ్లాయి. దీంతో మూడు బోగీలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఈ ప్రమాదంలో ఇప్పటికే ఆరుగురు ప్రయాణికులు మృతి

6లో ▶

## మాది కాంగ్రెస్,
## మేము సిద్ధం,గెలుపు తథ్యం

- సంగారెడ్డి కాంగ్రెస్ విజయభేరి సభ
- తెలంగాణకు సీఎం కేసీఆర్ ఏం చేశారు?
- డీకే సవాల్ తో తోక ముడిచారన్న రేవంత్ రెడ్డి



**సంగారెడ్డి (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో పదేళ్లు అధికారంలో ఉన్న కేసీఆర్ ప్రజలకు ఏం చేశారో చెప్పాలని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. దళితులకు 12 శాతం రిజర్వేషన్ ఇస్తామని గాలికొదిలేశారని, వృద్ధులకు సకాలంలో పింఛను ఇవ్వడం లేదని, పండిన పంటను కొనుగోలు చేసే పరిస్థితి ప్రస్తుతం రాష్ట్రంలో లేదని మండిపడ్డారు. సంగారెడ్డిలో ఆదివారం కాంగ్రెస్ విజయభేరి సభలో ఆయన మాట్లాడారు. రాజకీయంగా నష్టపోతామని తెలిసినా సోనియా గాంధీ ప్రత్యేక రాష్ట్రం ఇచ్చారని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాలకు న్యాయం చేస్తామని స్పష్టం చేశారు. ఈ సభలో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, మాణిక్ రావ్ థాక్రే, ఇతర సీనియర్ నేతలు, కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

#### సీఎం కేసీఆర్ కు సవాల్

కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ సవాల్ తో బీఆర్ఎస్ నేతలు తోక ముడిచారని రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. కర్ణాటకలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేస్తుందని నిరూపించేందుకు తాము సిద్ధమని, ప్రభుత్వ పథకాలను సీఎం కేసీఆర్ చూస్తానంటే బస్సు సిద్ధంగా ఉందని తెలిపారు. మేడిగడ్డ బ్యారేజీ వంతెన కుంగడంపై విచారం వ్యక్తం చేసిన ఆయన, బాధ్యులను జైల్లో పెట్టాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో 6 గ్యారెంటీలను కచ్చితంగా అమలు చేస్తామని, సంగారెడ్డిలో జగ్గారెడ్డిని 50 వేల మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్

6లో ▶

## డీకే పాంచ్ పర్
## కేసీఆర్ పంచ్

- కర్ణాటక నుంచి వచ్చి 5 గంటల కరెంట్ ఇస్తున్నామని చెప్తున్నాడు
- ఇక్కడ 24 గంటలు ఫ్రీ ఇస్తున్నం కదా
- తెలంగాణకు గులాబీ పార్టీనే శ్రీరామరక్ష
- కాంగ్రెస్ నేతలకు సిగ్గుండదా? అని కేసీఆర్ విమర్శలు



**కోదాడ (ప్రశ్న న్యూస్)** తెలంగాణకు బీఆర్ఎస్ మాత్రమే శ్రీరామరక్ష అని, తమ హయాంలో రాష్ట్రంలో కరువు, కర్ఫ్యూ లేవని సీఎం కేసీఆర్ తెలిపారు. ఉమ్మడి నల్గొండ జిల్లా కోదాడలో ప్రజా ఆశీర్వాద సభలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిపై గ్రామాల్లో చర్చ జరగాలని అన్నారు. తాను మట్లాడేంత వరకూ మనకు రావాల్సిన నీటి హక్కుల గురించి కూడా ఎవరూ మాట్లాడలేదని, పంట పొలాలకు సంపూర్ణంగా నీరందించే బాధ్యత తనదేనని స్పష్టం చేశారు. ప్రచారంలో భాగంగా ఈరోజు కోదాడ, తుంగతుర్తి సభల్లో పాల్గొన్న కేసీఆర్ రెండు సభల్లోనూ డీకే శివకుమార్‌పై పంచులు పేల్చారు. తెలంగాణలో రైతులకు 24 గంటల ఉచిత కరెంటు ఇస్తున్నామని కేసీఆర్ చెప్పుకొచ్చారు. అయితే

6లో ▶

## వివేక్ వెంకటస్వామి
## పార్టీ మారనున్నాడా.?



- రేవంత్ తో భేటీపై నెలకొన్న సందిగ్ధం.
- భీజేపికి షాకుల మీద షాకులు
- పార్టీనివిడే ఆలోచనల్లో పలువురు నేతలు
- కేసీఆర్ ను గద్దె దించాలని బీజేపి తీర్థం పుచ్చుకున్ననేతలకు బీజేపితో అది సాధ్యం కాదనే నిర్ణయానికి వచ్చారా
- వివేక్ తో రేవంత్ భేటీ అంతర్యమేంది

6లో ▶

## కాంగ్రెస్‌కు నాగం రాజీనామా

### - బీఆర్ఎస్ లో చేరుతున్నట్టు ప్రకటన

- కేటీఆర్, హరీష్ రావుతో భేటీ
- కాంగ్రెస్ అధ్వాన్న స్థితికి వచ్చింది
- బీఆర్ఎస్‌లో చేరుతున్నా అన్న నాగం జనార్ధన్ రెడ్డి
- కాంగ్రెస్ పార్టీపై తీవ్ర విమర్శలు



6లో ▶

## ఒంటరిగానే
## బరిలోకి దిగుతాం

### - కాంగ్రెస్‌కు కామ్రేడ్ల ట్విస్ట్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీ కమ్యూనిస్ట్ పార్టీలతో జట్టు కట్టిన విషయం తెలిసిందే. అయితే సీపీఐ, సీపీఎం పార్టీలకు చెరో రెండు చొప్పున సీట్లు కేటాయించేందుకు డీల్ కుదిరింది. ఇప్పటికే రెండు జాబితాల్లో 100 స్థానాలకు గానూ అభ్యర్థులను ప్రకటించిన హస్తం పార్టీ.. ఈ రెండింట్లోనూ కామ్రేడ్లకు చోటివ్వలేదు కాంగ్రెస్. అయితే మరో 19 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించాల్సి ఉండగా కమ్యూనిస్టులు అడిగిన స్థానాలు ఆ ప్రకటించిన వాటిలో ఉండటం గమనార్హం. అయితే కామ్రేడ్లు

6లో ▶

# ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై సి -విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయాలి

### జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రాజర్షి షా



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్) సి-విజిల్ యాప్ ద్వారా ప్రతి ఒక్క పౌరుడు తమ దృష్టికి వచ్చిన ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై ఫిర్యాదు చేయాలని , జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రాజర్షి షా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఓటర్ లను మభ్యపెట్టేందుకు ఎవరైనా అక్రమంగా నగదు, మద్యం, ఇతర వస్తువులను పంపిణీ చేయడం, ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు పాల్పడే వాటిని లైవ్ ఫోటోలు, లైవ్ వీడియోలను సి - విజిల్ యాప్ ద్వారా తీసి పంపాలని తెలిపారు. సి-విజిల్ యాప్ ద్వారా అందిన ఫిర్యాదు లపై వంద నిమిషాలలో సంబంధిత అధికారులు చర్యలు తీసుకుంటారని, లైవ్ ఫోటోలు, వీడియోలను తీసేటప్పుడు, అప్లోడ్ చేసే సమయంలో జి.పి.ఎస్. ఆన్ లో ఉంచాలని, జియోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్ ద్వారా ఆటోమేటిగ్గా లోకేషన్ నమోదు అవుతుందని, సభలు, సమావేశాల్లో విద్వేషపూరిత కామెంట్స్ చేసిన, పార్టీ అభ్యర్థులు పంచే డబ్బులు, మద్యం, బహుమతులు లాంటి వివరాలను, అనుమతి లేకుండా ర్యాలీలు నిర్వహించిన, ఇతర ఎన్నికల ఉల్లంఘనలపై లైవ్ ఫోటోలు, వీడియోలు సి - విజిల్ యాప్ ద్వారా పంపాలని సూచించారు. యువత సి-విజిల్ యాప్ ను ఉపయోగించి ఎన్నికల్లో జరిగే అక్రమాలను, ఉల్లంఘన లను తమ దృష్టికి తీసుకుని రావాలని, 24 గంటలు కలెక్టరేట్ కార్యాలయంలోని సమీకృత జిల్లా ఫిర్యాదుల పర్యవేక్షణ కేంద్రం నుండి సి-విజిల్ యాప్ ఫిర్యాదులపై పర్యవేక్షణ చేయడం జరుగుతున్నదని, ఫిర్యాదు చేసిన వారి పేర్లను, సెల్ నెంబర్ లను గోప్యంగా ఉంచనున్నట్లు తెలిపారు. సి-విజిల్ యాప్ ను తమ ఫోన్ లలో ప్లే స్టోర్ నుంచి డౌన్లోడ్ చేసుకొని తమ చుట్టుపక్కల జరుగుతున్న ఎన్నికల కోడ్ ఉల్లంఘనలను అప్లోడ్ చేయాలని, సంబంధిత అధికారులు వెంటనే పరిశీలించి, వంద నిమిషాలలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రాజర్షి షా ప్రకటనలో తెలిపారు.

# భయభ్రాంతులకు గురి చేస్తే ఊరుకునేది లేదు

### ప్రశాంతంగా ఉన్న పల్లెలు గొడవలు సృష్టించొద్దు

### మెదక్ బిఆర్ఎస్ అభ్యర్థి పద్మా దేవేందర్ రెడ్డి



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్ )ఇది మల్కాజ్గిరి కాదు, ప్రశాంతంగా ఉన్న మెదక్ పల్లెల్లో గొడవలు సృష్టిస్తే ఊరుకునేది లేదు. ఎవరు భయపడొద్దు మీకు అండగా నేనున్నాను అని మెదక్ బి ఆర్ ఎస్ అభ్యర్థి పద్మా దేవేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం నార్సింగ్ మండల పరిధిలోని జప్తి శివనూర్, తాండ, సంకాపూర్ తండా తదితర గ్రామాల్లోఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి ని ఘనంగా స్వాగతం పలికారు.జప్తి శివనూర్ లో మహిళలు బోనాలతో స్వాగతం పలికారు. గ్రామ కురుమ సంఘం నాయకులు పద్మాదేవేందర్ రెడ్డి ని మేక పిల్లను అందజేసి గొంగడితో సన్మానించారు. సంకాపూర్ తండాలో గొల్ల కురుమలు డోలు చప్పుడుతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పదేళ్లుగా మెదక్ నియోజవర్గంలో ఎలాంటి గొడవలు లేవని, సోదర భావంతో అందరం కలిసిమెలిసి ఉండే వారిలో మైనంపల్లి హనుమంతరావు వచ్చిన తర్వాత రాజకీయ ప్రయోజనం కోసం గొడవలు సృష్టిస్తున్నారని అన్నారు. ఇది మల్కాజ్గిరి కాదని, ఏదైనా ఉంటే మల్కాజిగిరిలో చూసుకోవాలని మెదక్లో కాదన్నారు. మెదక్ ప్రజలు చాలా మంచి వాళ్ళని, నియోజకవర్గంలో గొడవలకు దిగుతూ ప్రజలను భయభ్రాంతులకు గురు చేస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు ఇది మంచి పద్ధతి కాదని, ప్రజాస్వామ్యంలో ఎవరైనా ఎన్నికల ప్రచారం చేసుకునే హక్కు ఉందన్నారు.

# బూత్ కమిటీల విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి కేటీఆర్



ఎల్ బి నగర్ (ప్రశ్న న్యూస్) ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఎల్బీనగర్ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఏర్పాటు చేసిన బూత్ కమిటీల విస్తృతస్థాయి సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్. పార్టీ శ్రేణులను ఉద్దేశించి కేటీఆర్ మాట్లాడుతూ రాబోయే ఈ 30 రోజులు ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి ఎల్బీనగర్ నియోజక వర్గంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సుధీర్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని, తెలంగాణ రాష్ట్రంలో గులాబీ జెండా ఎగురబోతున్నది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎగ్గె మల్లేష్, మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, ఉప్పల శ్రీనివాస్ గుప్త, దేవిరెడ్డి కమల సుధీర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గజ్జల మధుసూదన్ రెడ్డి,కొందరు ముఖ్య నాయకులు, మహిళా నాయకురాళ్లు బూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఆర్ఎంపీ..పీఎంపీల సంక్షేమానికి కృషి చేస్తా

### పేదవర్గాలకు సేవ చేయాలన్నదే నా ఆరాటం తపన

### ఆత్మీయ సమ్మేళనంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకం

మంథని (ప్రశ్నన్యూస్ ) సేవాస్ఫూర్తితో పేద వర్గాలకు అందించే మీ సేవలకు తనవంతు సంపూర్ణ సహకారం అందిస్తామని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ మంథని మండలంలోని ఆర్ఎంపీ పీఎంపీలతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించి పలు విషయాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ఆర్ఎంపీ పీఎంపీలు గ్రామీణ ప్రాంతాల్లో అనేక సేవలు అందిస్తుంటారని, వారి సేవాస్ఫూర్తికి తగిన సహకారం అందిస్తానని అన్నారు. మంథని కేంద్రంగా ఆర్ఎంపీ పీఎంపీలకు సౌకర్యవంతంగా ఓ భవనం నిర్మిస్తామని, సమావేశాలు, ఇతరత్రా కార్యక్రమాలు నిర్వహించుకునేందుకువీలుగా ఉండేలా చూస్తానన్నారు. అంతేకాకుండా ఆర్ఎంపీ పీఎంపీలకు శిక్షణ కార్యక్రమాలకు సైతం తనవంతు సహకారం అందిస్తానన్నారు. పేదవర్గాలకు సేవ చేసేలా ఆలోచన చేయాలని, హైదరాబాద్లో ఓ స్వచ్ఛంద సంస్థ ముందుకు వచ్చి ఆస్పత్రిని ఏర్పాటు చేసుకుని ఉచితంగా సేవలు అందిస్తోందని, వారి సేవలు ఎంతో గొప్పవన్నారు. అలాంటి సేవలు మంథనిలాంటి ప్రాంతంలో ఉంటే ఎంతో మంది పేదలకు ప్రయోజనం చేకూరుతుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు, అనేక ఏండ్లు ఈ ప్రాంతంలో పరిపాలనచేసిన కాంగ్రెస్ పాలకులుప్రజలను పట్టించుకోలేదని, మీలాంటి వాళ్ల సమస్యలను విస్మరించారన్నారు. ఈ సమాజానికి ఏమీ చేయనోళ్లు ఎవరైనా ఉన్నారంటే వాళ్లు కాంగ్రెస్ పార్టీ వాళ్లేనని అన్నారు. తాను ఒక్కసారి ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తే అనేక సేవలు అందించామని, ప్రభుత్వం ద్వారా సంక్షేమఫలాలను అందించామని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో తాను ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే ఇటు ప్రభుత్వం ద్వారా అటు తన సొంతంగా సేవలు అందించేలా ప్రత్యేకప్రణాళికలు చేసినట్లు తెలిపారు. సమాజానికి సేవ చేసే వాళ్లు అధికారంలో ఉంటే ఎంత ప్రయోజనం జరుగుతుందో ఆలోచన చేయాలన్నారు. ఆర్ఎంపీ పీఎంపీలు గ్రామాల్లోని ప్రజలకు అవగాహన కల్పించాలని, ఎవరికి అవకాశం కల్పిస్తే మన ఆకలి, కష్టాలు తీర్చుతారనే విషయాలపై చర్చించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. పేదవర్గాలకు సేవ చేయాలన్నదే తన ఆరాటం, తపన అని ఆ దిశగా తనకు సేవ చేసే అవకాశం కల్పించాలని కోరారు.



# శేరిలింగంపల్లి నియోజకవర్గ టికెట్ భారతీయ జనతా పార్టీకే దక్కుతుంది

### సోషల్ మీడియాలో వస్తున్నటువంటి కథనాలను ఎవరు నమ్మకూడదు

### శేరిలింగంపల్లి గడ్డపై కాషాయ జెండా ఎగురుతుంది- -కొండ విశ్వేశ్వర్ రెడ్డి చేవెళ్ల మాజీ పార్లమెంటు సభ్యులు

### అధికార పార్టీ చేస్తున్నటువంటి తప్పుడు వార్తలను ఎవరు నమ్మొద్దు బిక్షపతి యాదవ్

### ఎవరు అధైర్య పడొద్దు శేరిలింగంపల్లి టికెట్ మనదే గెలుపు మనదే- రవి కుమార్ యాదవ్

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) మసీద్ బండ కొండాపూర్ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో పాల్గొన్న, కొండ ఈశ్వర్ రెడ్డి మాజీ బిక్షపతి యాదవ్ మాట్లాడుతూగత కొన్ని గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో భారతీయ జనతా పార్టీకి రోజురోజుకు పెరుగుతున్న ఆదరణ చూసి తట్టుకోలేక బిఆర్ఎస్ పార్టీ నాయకులు సోషల్ మీడియాలో శేర్లింగంపల్లి నియోజకవర్గ టికెట్టు పొత్తులలో జనసేన పార్టీకి పోతుంది అంటూ ఫేక్ వార్తలు అందిస్తూ కార్యకర్తలను, నాయకులను అయోమయానికి గురి చేయడం సమంజసం కాదని తీవ్రంగా ఖండించారు. తప్పకుండా నూటికి నూరు శాతం శేరిలింగంపల్లి నియోజకవర్గ టికెట్టు భారతీయ జనతా పార్టీకి కేటాయిస్తారని అధిష్టానంపై పూర్తి విశ్వాసం ఉందని తెలుపుతూ యువకుడు ,ఉత్సాహవంతుడు భారతీయ జనతా పార్టీ అభివృద్ధికి గత ఆరు, ఏడు నెలలుగా నిర్విరామంగా పాదయాత్రలు చేస్తూ ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యలపై ఎనలేని కృషి చేస్తున్నటువంటి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ కి ఆ భగవంతుని ఆశీర్వాదం వల్ల శేరిలింగంపల్లి టికెటు లభిస్తుందని అసెంబ్లీలో అడుగు పెడతారని కార్యకర్తలకు నాయకులకు కొండ విశ్వేశ్వర్ రెడ్డి భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ సేవ చేయాలనే దృక్పథంతో నేను భారతీయ జనతా పార్టీలో చేరానని కండువా కప్పుకున్న నాటినుండి ఒక సైనికుడి లాగా పని చేశానని తెలుపుతూ అధిష్టానం పెద్దల దీవెనలు తమపై ఉన్నాయని మీరంతా అధైర్య పడకుండా ప్రజాక్షేత్రంలోకి వెళ్లి పనిచేసి భారతీయ జనతా పార్టీ గెలుపుకు కృషి చేయాలని కార్యకర్తను ఉద్దేశిస్తూ మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ,జిల్లా భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, గచ్చిబౌలి కార్పొరేటర్, మాజీ కార్పొరేటర్, కంటెస్టెడ్ కార్పొరేటర్స్, డివిజన్ అధ్యక్షులు, మహిళా మోర్చా ,యువ మోర్చా, ఓ బి సి మోర్చా ,ఎస్టీ మోర్చా ,వివిధ మోర్చన నాయకులు పాల్గొన్నారు.



# కూకట్ పల్లి లో కాంగ్రెస్ గెలుపు తథ్యం

### ఎమ్మెల్యే అభ్యర్థి బండి రమేష్

### వెంగళరావు వెళ్ళాడు అని నేను అనుకోవడం లేదు అయన బాద అవేదన తెలిసిన వ్యక్తిని నేను బండి రమేష్

### సూటు కేసులు తో రాజకీయాల్లోకి రాలేదు పార్టీ లైన్ కోసం ప్రజల కోసం పని చేసిన వ్యక్తి నీ నేను

### కేసీఆర్ అడుగు జాడల్లో ఏ పని ఇచ్చిన గెలిపించిన చరిత్ర నాది

### ఇన్నాళ్లు పార్టీలకి సేవ చేశా ప్రజల కోసం సేవ చేయడానికి వచ్చ



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రం వచ్చినప్పుడు మెట్ట మెదటి మాట తప్పరు తెలంగాణ ఇచ్చాక కాంగ్రెస్ లో విలీనం అన్నారు.దళిత ముఖ్యమంత్రి అన్నారు ఎది చేయలేదు. పైపై మెరుగులు దిద్దడం డెవలప్ కాదు రాజశేఖర్ రెడ్డి ఆరోజుల్లో నే ఫ్లై ఓవర్లు కట్టారు.డ్యాం ములు కట్టింది కాంగ్రెస్ అయంలోనే ఉన్న రోడ్లు మాత్రమే డెవలప్ చేశారు. ప్రభుత్వ స్కీం లు అన్నీ తెలంగాణ పుట్టుకే అభివృద్ధి పుట్టుక గత ప్రభుత్వాలు అభివృద్ధి చేసి అప్పుజెప్పారు. గడి ల మధ్య బండి అయింది తెలంగాణలో ఒక హెూ%శీ% మంత్రి కి గెటు లోపాటికి అనుమతి ఉండదు. ఉద్యమకారులను పట్టించుకోలేదు ఈ ప్రభుత్వం. జర్నలిస్టుల కి ఇండ్ల స్థలాలు అని మోసం చేశారు. చెరువులు ఎలా కుజించుకపోయాయో నాకు తెలుసు కూకట్ పల్లి కి నేను కొత్త కాదు పీజేఆర్ నాకు రోల్ మాడల్ అన్నారు.

# సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద సైబరాబాద్ సీపీ పర్యటన

### - పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా సహకరించాలని ప్రజలకు సూచన



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) త్వరలో జరుగబోయే సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా జరగాలని సైబరాబాద్ పోలీస్ కమీషనర్ స్టీఫెన్ రవీంద్ర పేర్కొన్నారు. సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని అత్తాపూర్, శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని నానక్ రామ్ గూడ ఖానామెట్, మాదాపూర్, కూకట్పల్లి నియోజకవర్గం లోని మూసాపేట్ ప్రాంతాల్లోని సమస్యత్మక పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలీసులు, ప్రజలకు తగు సూచనలు చేశారు. ముందుగా అత్తాపూర్ లో సైబరాబాద్ సిపి రాజేంద్రనగర్ డిసిపి జగదీశ్వర్ రెడ్డి, ఎస్బి ఏడిసిపి రవికుమార్ తదితరులతో కలిసి సిక్ చావనీ లో సిక్కు కమ్యూనిటీ తో సమావేశం నిర్వహించారు.ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులకు సహకరించాలన్నారు.సీపీ వెంట మాదాపూర్ డిసిపి సందీప్, బాలానగర్ డిసిపి శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

# శ్రీశైల క్షేత్రం లో నిత్య అన్నదాన వితరణ కు రూ, లక్ష విరాళం

### దాతకు బాండు అందజేస్తున్న ఆలయ పర్యవేక్షకులు




శ్రీశైలం(ప్రశ్న న్యూస్ ) శ్రీశైల మహాక్షేత్రంలో భక్తుల సౌకర్యార్థం శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న నిత్య అన్నదానికి,పల్నాడు వాస్తవ్యులు సుధాకర్ రెడ్డి 1,00,000/-ఆలయ పర్యవేక్షకులు ఏ. నాగరాజు కు అందజేశారు. దాతకు స్వామి అమ్మవార్ల దర్శనం దేవస్థానం తరపున స్వామి అమ్మవార్ల శేష వస్త్రాలు లడ్డూ ప్రసాదం అందజేశారు.

# కంటోన్మెంట్ కాంగ్రెస్లో అసంతృప్తి సెగా

కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) టీ కాంగ్రెస్ రెండో జాబితా ప్రకటనతో ఆశావాహులు రగిలిపోయారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ కాంగ్రెస్ అభ్యర్థి వెన్నెలను ప్రకటిచ్చిన తరువాత కొంత మంది పార్టీని వీడితే మరి కొందరు విలేకరుల సమావేశం లో తమ ఆవేదనను వ్యక్తం చేశారు.తిరుమలగిరి తిరుమల ఎంక్లేవ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో మోండ డివిజన్ సీనియర్ నాయకులు నగేష్ యాదవ్ మాట్లాడుతూ కంటోన్మెంట్ కాంగ్రెస్ అభ్యర్థి వెన్నెలను మార్చాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ టికెట్ సామాజిక న్యాయం ప్రకారం జరగలేదని అదికాక సర్వే ప్రకారం అంతకన్నా జరగలేదని,ఎలాంటి రాజకీయ అనుభవం లేని గద్దర్ తనయురాలు వెన్నెలకి టికెట్ కేటాయించడంను పై అభ్యంతరం వ్యక్తం చేశారు. గత 40 ఏళు ్లగా ప్రజా క్షేత్రంలో రాజకీయ అనుభవం ఉన్న మాజీ కౌన్సిలర్ జీవకన్ కు తీవ్ర అన్యాయం చేశారాని కాంగ్రెస్ హై కమాండ్ నేతలపై మడిపడ్డారు.ఇప్పటికైనా అధిష్టానం స్పందించి ఎటువంటి రాజకీయ అనుభవం లేని అభ్యర్థిని తప్పించి జీవకన్ కు న్యాయం చేయాల్ని డిమాండ్ చేశారు.లేదంటే జీవకన్ కు మల్కాజిగిరి పార్లమెంట్ (ఎంపీ) లేదా ఎమ్మెల్సీ కానీ ఇస్తామని హామీ ఇస్తే పూర్తి స్థాయిలో కాంగ్రెస్ అభ్యర్థి వెన్నెలకు మద్దతు తెలుపుతామని లేని పక్షంలో భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని నగేష్ తెలిపారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ లో అర్వ మాలల ఓటు బ్యాంకు 40శాతం పై చిలుకు ఉన్న వారికీ సమూచిత న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కొమరం భీమ్ కు నివాళులు అర్పించిన ఆదివాసీలు..!!

**- జెండా ఎగరవేసి నివాళులు అర్పించిన భీమ్ ఫౌండేషన్ చైర్మన్ లక్ష్మయ్య**



జూలూరుపాడు (ప్రశ్న న్యూస్) కొమరం భీమ్ వర్ధంతి వారోత్సవాల్లో భాగంగా కొమరం భీమ్ ఫౌండేషన్ చైర్మన్ బచ్చల లక్ష్మయ్య ఆధ్వర్యంలో ఆదివారం, ఆదివాసి జెండాను ఎగరవేసి గోండు బొబ్బిలి పులి కొమరం భీంకు ఘనంగా నివాళులు అర్పించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆదివాసి జిల్లా నాయకులు తెల్లం నరసింహరావు దొర వ రా ట్లా డ్ ం త్ రా తిరుగుబాటుతో రగిలిన మహా అగ్నిగోళం.. కొమురం భీమ్ జీవితం, 'జల్-జంగల్- జమీన్' అనే నినాదంతో దండుకట్టి పోరుబాట సాగించిన ఆదివాసీ విప్లవ వీరుడు కొమురం భీమ్, ఎక్కడ పీడన ఉంటుందో అక్కడే స్వేచ్ఛా- హక్కుల కోసం గొంతుక లేస్తుందని, ఎక్కడ అణిచివేత ఉంటుందో అక్కడే తిరుగుబాటు మొదలవుతుందని, ఎక్కడైతే నియంతృత్వం ఉంటుందో అక్కడే నిజమైన నాయకత్వం పురుడుపోసుకుంటుందని. ఈ సందర్భంగా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సోడె శ్రీరామ్, బూరం రమేష్, తెల్లం మహేష్, వాకాదని వీరభద్రరావు యాదవ్, వూకే వీరభద్రం, బోర్ర సంజీవ్, లెనిన్, సీతాకుమారి, గోపాలరావు, అన్ని గ్రామాల నుండి కొమరం భీం ఫౌండేషన్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# బీజేపి లోకి భారీ చేరికలు



మంథని( ప్రశ్న న్యూస్) మంథని మండలం సిరిపురం గ్రామానికి చెందిన 40మంది మహిళలు ఆదివారం సునీల్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపిలో చేరారు. వారికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడీ నాయకత్వంలో తెలంగాణలో బిజెపి డబుల్ ఇంజన్ సర్కార్ రాబోతుందని అన్నారు.ఈసారి మంథనిలో బిజెపి కాషాయ జెండా ఎగురవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

## బిజెపి పార్టీ తీర్థం పుచ్చుకున్న చల్లా నారాయణరెడ్డి



మంథని (ప్రశ్న న్యూస్) మంథనియోగ వర్గం కాటారం మండలం పిఏసిఎస్ చైర్మన్ చల్ల నారాయణరెడ్డి ఆదివారం హైదరాబాద్ లో కేంద్ర మంత్రి, రాష్ట్ర బిజెపి అధ్యక్షులు జి.కిషన్ రెడ్డి సమక్షంలో చల్లా నారాయణ రెడ్డి తన అనుచరులతో బీజేపీ లో చేరారు. ఆదివారం ఉదయం దాదాపు 200 భారీ కాన్వాయితో బయలుదేరిన చల్లా అనుచరులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు డైనమిక్ లీడర్ గా పేరు ఉన్న చల్లా నారాయణ రెడ్డికి మద్దతుగా బీజేపీ లో చేరారు.

# బిఆర్ఎస్ ఓడాలంటే కాంగ్రెస్ అభ్యర్థి బరిలో ఉండాలి..!

**- వైరా అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి బరిలో వుంటారు**

**- కాంగ్రెస్ క్యాడర్ నిరాశ చెందకండి.. రాందాస్ నాయక్**



జూలూరుపాడు (ప్రశ్న న్యూస్) అసెంబ్లీ ఎన్నికలలో వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఓడాలి అంటే కచ్చితంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోటీలో ఉండలని టీపీసీసీ సభ్యులు వైరా నియోజకవర్గ ఇంచార్జ్ మాళోత్ రాందాస్ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా రాందాస్ నాయక్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గంలో గత పది సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే లేకపోయినా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా వుంటూ, పార్టీ బలోపేతం కోసం కృషి చేశానని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో పొత్తుల్లో భాగంగా వామపక్షాలకు సీటు కేటాయిస్తున్నారని ప్రచారం జరుగుతుందని అది వాస్తవం కాదని అసెంబ్లీ ఎన్నికల్లో వైరా నియోజక వర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోటీలో ఉంటారని తెలిపారు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మనోధైర్యం చెందవద్దని కోరారు పార్టీ కోసం పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీ టికెట్ తనకే వస్తుందని తనను నియోజకవర్గ ప్రజలు ఆదరించాలని కోరారు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలపై ఇంటింటి ప్రచారం చేపట్టాలని కోరారు ముఖ్యమంత్రి కేసీఆర్ సంక్షేమ పథకాలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని రాష్ట్రాన్ని అప్పులు పాలు చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు రాబోయే ఎన్నికల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి కి తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. కాంగ్రెస్ పార్టీకి సహకరిస్తున్న వామపక్షాలు తమ మిత్రులేనని అన్నారు, తనను వైరా నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలిపించాలని నాయకులకులను, కార్యకర్తలను కోరారు..

# వాహనాల తనిఖీ చేపట్టిన దర్పల్లి సిఐ సైదా, ఎస్సై వంశీకృష్ణ రెడ్డి



ధర్పల్లి(ప్రశ్న న్యూస్) నిజాంబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో మద్దూల్ తాండ క్రాస్ రోడ్ వద్ద వెహికల్ చెకింగ్ జరిగింది ఎన్నికల కోడ్ లో భాగంగా ప్రతి వెహికల్ ని క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతుంది. టూ వీలర్, ఫోర్ వీలర్, లారీ, పలు రకాల వాహనాలపై వస్తున్న వారిని ఆపి బీఎస్ఎఫ్ నలుగురు జవాన్ల, ఎస్ఎస్టీ వారి సహాయంతో వెహికల్లను చెక్ చేయడం జరుగుతుంది. ఉదయం నుంచి సాయంత్రం మూడు గంటల వరకు చెకింగ్ చేయడం జరిగింది. వాహనాల లో డబ్బులు, మందులు దొరకలేదుఈ కార్యక్రమంలో ధర్పల్లి సీఐ సైదా, ఎస్పై వంశీకృష్ణ రెడ్డి, బిఎస్ఎఫ్ జవాన్లు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో మళ్ళీ బీఆర్ఎస్ పార్టీ దే హ్యాట్రిక్ విజయం

**-మంచి పనులు చేశాం మళ్ళీ ఆశీర్వదించండి**

**-మరింత అభివృద్ధి చేస్తాను**

**- శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ**



శేరిలింగంపల్లి (ప్రజా ప్రశ్న) రాష్ట్రంలో మళ్ళీ బీఆర్ఎస్ పార్టీ దే హ్యాట్రిక్ విజయం ఖాయమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు.శేరిలింగంపల్లిలో భారీ మెజారిటీతో గెలిచి గులాబీ జెండా ఎగురవేస్తామన్నారు.శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని లింగంపల్లి విలేజ్ లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తల తో నిర్వహించిన ఆత్మీయ సమావేశం లో స్థానిక కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తో కలిసి ఎమ్మెల్యే గాంధీ పాల్గొని ప్రసంగించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని ఎంతగానో అభివృద్ధి చేశామని, రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తామని, మంచి పనులు ఎన్నో చేశాం నిండు మనసు తో ఆశీర్వదించాలని కోరారు.పార్టీ కి కార్యకర్తలే పట్టుకొమ్మలు అని, కార్యకర్తలే పార్టీ శ్రీ రామ రక్ష అన్నారు. యువత అంతా బీఆర్ఎస్ వైపే ఉంది అని, రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయానికి అహర్నిశలు కృషి చేయాలని, పార్టీ గెలుపుకు ప్రతి ఒక్కరు కష్టపడాలని,ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఓట్లు అడగాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. రాబోయే ఎన్నికలో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారు.మీకు అన్ని విధాలుగా అండగా ఉంటామని, కంటికి రెప్పలా చూసుకుంటానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ,శేరిలింగంపల్లి బీఆర్ ఎస్ పార్టీ గౌరవ అధ్యక్షులు విరేశం గౌడ్, మాజీ కౌన్సిలర్ రాజేశ్వరమ్మ, శేరిలింగంపల్లి బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మారబోయిన రాజు యాదవ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, మహిళ నాయకురాలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

**- కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వి.జగదీశ్వర్ గౌడ్.**



శేరిలింగంపల్లి (ప్రజా ప్రశ్న) కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుండి పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు వచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జగదీశ్వర్ గౌడ్ అన్నారు.శేరిలింగంపల్లి నియోజకవర్గం కొండాపూర్ డివిజన్ మైనారిటీ నాయకులు మతీన్ఆధ్వర్యంలో సుమారు 200మంది యువకులు, నాయకులతో కలిసి ఆదివారం శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వి.జగదీశ్వర్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు.

ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ,తెలంగాణలో రానున్నది ఇందిరమ్మ రాజ్యమని శేరిలింగంపల్లిలో భారీ మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను, ప్రతి ఒక్కరిని కంటికి రెప్పలా కాపాడుకుంటామని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మహిపాల్ యాదవ్,సయ్యద్ గౌస్,కృష్ణ గౌడ్,నాయిమ్ తదితరులు పాల్గొన్నారు.

# శిల్పారామంలో చూపరులను ఆకట్టుకున్న కూచిపూడి నృత్య ప్రదర్శన



శేరిలింగంపల్లి (ప్రజా ప్రశ్న) మాదాపూర్ లోని శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా కళాకృతి నృత్యాలయా గురువర్యులు భారతి శిష్య బృందంచే ప్రదర్శించిన భరతనాట్య ప్రదర్శన చూపరులను ఎంతగానో అలరించింది. అందులో భాగంగా పుష్పాంజలి,ఆనంద నర్తన గణపతిమ్, మామవతు, కట్టెదుర వైకుంఠం,పలుకే బంగారమయేనా,ఒకపరి కొకపరి,దుర్గే దుర్గే, చిన్ని శిశువు, దేవర్ణమా,డోలాయాం, షణ్ముఖ కౌతం, తోదయ మంగళం మొదలైన అంశాలను కళాకారులు విష్ణుప్రియ, తనిష్క,అధిత్రి, శ్రీనయన, సహస్ర, సంజన లు తమ ప్రదర్శనతో ఎంతగానో ప్రదర్శించి మెప్పించారు.ఈ నేపథ్యంలో కొండాపూర్ లోని 8వ బెటాలియన్ పోలీసుల బ్యాండ్ ప్రదర్శిన ఆధ్యంతం ఆకట్టుకుంది.

# వడ్డెరల సమస్యలు పరిష్కరించాలి

**- వడ్డెరలకు సీట్లు కేటాయించాలి**

**- శేరిలింగంపల్లి వడ్డెర జేఏసీ డిమాండ్**

**- శేరిలింగంపల్లి లో వారి సమస్యలపై వడ్డెర జేఏసి సమావేశం**



శేరిలింగంపల్లి (ప్రజా ప్రశ్న) తెలంగాణ రాష్ట్రంలోని వడ్డెరల సమస్యలు పరిష్కరించాలని శేరిలింగంపల్లి వడ్డెర జేఏసీ కమిటీ డిమాండ్ చేశారు.ఈ వడ్డెర జేఏసీ కమిటీ సభ్యులు, వివిధ డివిజన్ల బస్తీల నుండి వడ్డెర నాయకులు పాల్గొని వడ్డెరల సమస్యలపై ఆదివారం శేరిలింగంపల్లిలో సమావేశమై చర్చించారు.తెలంగాణ రాష్ట్రంలో దాదాపుగా 30 లక్షల మంది వడ్డెరలు ఉంటారని అన్నారు.గత ప్రభుత్వాలు వడ్డెరలకు సరియైన న్యాయం చేయలేదని,వడ్డెరలకు రాష్ట్రంలో గుర్తింపు లేకుండా పోయిందని అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికల్లో వివిధ పార్టీలు ఎమ్మెల్యే అభ్యర్థులుగా వడ్డెరలను గుర్తించాలని, అలాగే వడ్డెరల సమస్యలను గుర్తించి,వాటిని పరిష్కరించేందుకు ముందుండే ఎమ్మెల్యే అభ్యర్థులకే తమ మద్దతు ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం వడ్డెర జేఏసీ చైర్మన్ పల్లపు యాదయ్య, వైస్ చైర్మన్ ముధంగుల మల్లేష్, కన్వీనర్ ముద్దంగుల తిరుపతి, సలహాదారులు శివరాత్రి యాదయ్య, కో కన్వీనర్స్ కోమ్మరాజుల రవికుమార్, సంపంగి మల్లేష్, వల్లెపు మాధవరావు, కమిటీ సభ్యులు మంజల చందు,ఆలకుంట తిరుపతి, పీట్ల అంబన, ఆలకుంట నరసింహ,మదు, మారుతి, కిషన్, శ్రీను, పల్లన స్వామి,మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

## భగ్గుమన్న అసమ్మతి..

# దద్దరిల్లిన గాంధీభవన్

**- గాంధీభవన్ లో నర్సాపూర్ సెగలు**

**- రాజిరెడ్డికి టికెట్ కేటాయింపుపై కాంగ్రెస్ నేతల సీరియస్**

**- మెట్లపై కూర్చుని అందోళనలు**

**- నాలుగురు కాంగ్రెస్ నేతలు ఆత్మహత్యాయత్నం**



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్) నర్సాపూర్ కాంగ్రెస్ లో అసమ్మతి ఇంకా చల్లారడం లేదు. కాంగ్రెస్ అభ్యర్థిగా ఆవుల రాజిరెడ్డిని ప్రకటించడాన్ని కాంగ్రెస్ నేతలు జీర్ణించుకోవడం లేదు. ఆదివారం నాడు నర్సాపూర్ కాంగ్రెస్ నేతలు గాంధీ భవన్ లో నిరసనకు దిగారు. రాజిరెడ్డి అభ్యర్థిత్వాన్ని మార్చాలంటూ నినాదాలు చేశారు. ప్లకార్డులు ప్రదర్శిస్తూ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, యవజన కాంగ్రెస్, ఎన్ఎస్ యూ ఐ, కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు భారీ ఎత్తున నిరసన చేపట్టారు. కాంగ్రెస్ ను అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా నిరంతరం శ్రమించిన నేతలను కాదని కోవర్ట్ లకు టికెట్లు ఎలా కేటాయిస్తారంటూ గాంధీ భవన్ మెట్లపై ధర్నా నిర్వహించారు. కాంగ్రెస్ సీనియర్ నేతలను సంప్రదించకుండా ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవడంపై నియోజకవర్గంలో నిరసనలు పెరిగిపోతున్నాయి. అభ్యర్థిని మార్చే వరకు ఆందోళనలు కొనసాగుతాయని ఖరాకండిగా కాంగ్రెస్ నేతలు తేల్చి చెప్పారు.ఈ కార్యక్రమంలో కౌడిపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యెల్లగారి శ్రీనివాస్ రెడ్డి , మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఎంపీపీ, మాజీ జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచ్లు ఉప సర్పంచ్లు, వార్డ్ మెంబర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు



ఇబ్రహీంపట్నం (ప్రశ్న న్యూస్) ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పెద్ద అంబర్ పేట మున్సిపాలిటీ అబ్దుల్లాపూర్ మెట్ మండలం తుర్క యంజాల్ మున్సిపాలిటీ,ఇబ్రహీంపట్నం మండలం, యాచారం మండలం,మంచాల మండలం, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీల నుండి పలువురు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తొర్రూర్ క్యాంపు కార్యాలయంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఆదివారం ఉదయం నుండి సాయంత్రం వరకు కార్యకర్తల చేరికతో కాంగ్రెస్ పార్టీలో నయా జోష్ నెలకొన్నది పార్టీలో చేరిన ముఖ్యులు పెద్ద అంబర్ పేట మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సిద్దంకి కృష్ణారెడ్డి సింగిల్ విండో డైరెక్టర్ గంటా శ్రీనివాస్ రెడ్డి తో పాటు పలు గ్రామాల వార్డుల బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు చేరిన వారిలో ఉన్నారు.పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు ఉంటుందని. కాంగ్రెస్ పార్టీ కచ్చితంగా అధికారంలోకి వస్తుందని, కార్యకర్తలను గుండెల్లో పెట్టుకొని చూసుకుంటామని మల్ రెడ్డి రంగారెడ్డి తెలియజేశారు.ప్రతి గ్రామంలో ప్రతి బూత్ లో కాంగ్రెస్ పార్టీ హామీలను ప్రజలకు తెలియజేసేలా కార్యకర్తలు శ్రమించాలని, ప్రజలు కాంగ్రెస్ పార్టీని స్వాగతిస్తున్నారని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా నాయకులతో పాటు మండల మున్సిపాలిటీ అధ్యక్షులు. సీనియర్ నాయకులు, పలువురు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శ్రీశైల క్షేత్రం లో నిత్య అన్నదాన వితరణ కు రూ, లక్ష విరాళం

**దాతకు బాండు అందజేస్తున్న ఆలయ సహాయ కార్యిర్వహణాధికారి**



శ్రీశైలం(ప్రశ్న న్యూస్ ) శ్రీశైల మహాక్షేత్రంలో భక్తుల సౌకర్యార్థం శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న నిత్య అన్నదానికి, రాజమండ్రీ వాస్తవ్యులు అర్. వెంకట నాగ మల్లేష్ ,1,00,000/-విరాళాన్ని ఆలయ సహాయ కార్యిర్వహణాధికారి ఫణీంద్ర ప్రసాద్ కు అందజేశారు. దాతకు స్వామి అమ్మవార్ల దర్శనం దేవస్థానం తరపున స్వామి అమ్మవార్ల శేష వస్త్రాలు లడ్డూ ప్రసాదం అందజేశారు.

# తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం బలంగా ఉంది : కోండ్రోన్ పల్లి గిరిబాబు

**అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను నిలబెట్టాలి**

**చంద్రబాబు నాయుడు చేసిన పనులు తెలుగుదేశం పార్టీని గెలిపిస్తాయి**



ఉప్పల్ ( ప్రశ్న న్యూస్) తెలంగాణా రాష్ట్రంలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ తెలుగుదేశం పార్టీ పోటికి దూరంగా ఉందని అవాస్త వాస్తవాలను ఖండిస్తూ తెలంగాణ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ని కలవడం జరిగింది, అలాగే ఉప్పల్ నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ బలంగా ఉందని గత ఎన్నికల్లో ఉప్పల్ నియోజకవర్గం అభ్యర్థి వీరేందర్ గౌడ్ కి 75000 వేలు ఓట్లు రావడం అందరికీ తెలిసిన విషయమేనని అలాగే 2014 లో తెలుగుదేశం పార్టీ బిజెపి పార్టీల పొత్తులో భాగంగా ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ ని గెలిపించిన చరిత్ర తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకే దక్కుతుందని మరి గతంలో నారా చంద్రబాబునాయుడు చెప్పిన పనులు తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి కార్యకర్తల బలం ఉందని యువతకి 30% టికెట్లు ఇస్తామని 2023 అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అవకాశం ఇస్తుందని తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ఆదేశాల మేరకు ఉప్పల్ నియోజకవర్గం అభ్యర్థిగా నాలుగో తేదీన నామినేషన్ వేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోండ్రోన్ పల్లి గిరిబాబు రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయాలని నారా చంద్రబాబు నాయుడు చేసిన అభివృద్ధి పనులే తెలుగుదేశం పార్టీకి పట్టం కడతాయని పోటీ చేయకుండా దూరంగా ఉంటే కార్యకర్తలకు ప్రజలకు దూరమవుతామని తప్పనిసరిగా అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయాలని ఈ సందర్భంగా గిరిబాబు అన్నారు.ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు బండారు బిక్షపతి, మల్కాజిగిరి పార్లమెంట్ యువత ప్రధాన కార్యదర్శి కెపి శివ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రచారంలో జెట్ స్పీడ్ తో దూసుకుపోతున్న బండారి లక్ష్మారెడ్డి



కాప్రా (ప్రశ్న న్యూస్) ఉప్పల్ నియోజకవర్గంలో భారీ మెజారిటీతో గెలుపే లక్ష్యంగా మెరుపు వేగంతో దూసుకుపోతున్న బిఆర్ఎస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి డా.ఏ.ఎస్.రావు నగర్ డివిజన్ లోని ప్రతీ కాలనీలో ఇంటింటికి తిరుగుతూ, ఆత్మీయంగా అందర్నీ కలుస్తూ, ఓటర్ల సంపూర్ణ మద్దతు కూడగట్టుకుంటూ, కార్యకర్తల్ని కలుపుకుపోతూ భారీగా ప్రచారం చేశారు.ఈ ప్రచారంలో బండారి లక్ష్మారెడ్డి కి ఓటర్లు బ్రహ్మరథం పడుతూ, శాలువాలతో సత్కరిస్తూ, మహిళా ఓటర్లు మంగళ హారతులతో ఘనంగా స్వాగతం పలిపారు. కాంగ్రెస్, బిజెపి నాయకులు చెప్పే మాయమాటలు నమ్మే పరిస్థితిలో తాము లేమని తేల్చి చెప్పారు.తెలంగాణ ప్రజలకు భరోసా ఇస్తున్న కేసీఆర్,బిఅర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి ఉప్పల్ నియోజకవర్గం నుండి బలమైన నాయకుడు బండారి లక్ష్మారెడ్డి ని లక్ష మెజారిటీతో గెలిపించుకుంటామని తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు.ఈ ప్రచారంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, మాజీ ఎంబీసి చైర్మన్ తాడూరి శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, పావని రెడ్డి, డివిజన్ ప్రధాన కార్యదర్శి కుమారస్వామి, డివిజన్ అధ్యక్షులు కాసం మహిపాల్ రెడ్డి, మనేమ్మ, మహిళా అధ్యక్షురాలు శిరీష రెడ్డి, రహీమ్, పలువురు డివిజన్ ముఖ్య నాయకులు, మహిళా కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సీనియర్ సిటిజన్స్ అనుభవాలు నేటి యువత మార్గదర్శకం పెద్దలను గౌరవించాలి

**- ఉప్పల్ ఎమ్మెల్యే బేతి**



ఉప్పల్ ( ప్రశ్న న్యూస్) హబ్సిగూడ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ మరియు డే కేర్ సెంటర్ 9వ వార్షికోత్సవం మరియు సర్వసభ్య సమావేశం సందర్భంగా (సోవెనిర్ 2023) పుస్తకావిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి హాజరై ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్, ఎల్డర్స్ ఇంటర్నేషనల్ ఫౌండర్ ఫౌండేషన్ చైర్మన్ మందాడి కృష్ణారెడ్డి, జాయింట్ సెక్రెటరీ సీఎన్ రఘు ప్రసాద్, హబ్సిగూడ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ డే కేర్ సెంటర్ అధ్యక్షుడు గోపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఠాకూర్ ఇందర్ సింగ్, కోశాధికారి రాజా రామ్ రెడ్డి, ఐఎఎస్ ఫౌండర్ ప్రెసిడెంట్ సుఖేందర్ రెడ్డి, భూమా రెడ్డి, చల్లా చంద్రారెడ్డి, సుధాకర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు జనుంపల్లి వెంకటేశ్వర రెడ్డి, గరిక సుధాకర్, బద్దం భాస్కర్ రెడ్డి, కాటిపల్లి రవీందర్ రెడ్డి, నంది కంటి శివ, కొంగల శ్రీధర్ తది తరులు పాలుగొన్నరు.

# సమస్యల సాధనలో మొదటి స్థానం ఏఐటియూసీదే






హిమాయత్ నగర్ (ప్రశ్నాన్యూస్) హిమాయత్ నగర్ లోని కామ్రేడ్ సత్యనారాయణరెడ్డి భవన్లో ఏఐటియూసీ రాష్ట్ర కౌంసిల్ సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం ప్రభుత్వ పనితీరు, ఎదురవుచున్న సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. 1920 అక్టోబర్ 31న ఆవిర్భవించిన ఏఐటియూసీ గత 103 సంవత్సరాలుగా కార్మిక, కర్షక అణగారిన వర్గాల సమస్యలపై అలుపెరగని పోరాటాలు, ఉద్యమాలతో ప్రభుత్వాలకు చమటలు పట్టించి లక్ష్యాలను సాధించుకొవడం ఒక్క ఏఐటియూసికే సాధ్యమైన విషయం. ఇక ఏఐటియూసీ లక్ష్యాలు, సిద్దాంతాలలో ముఖ్యంగా భారతదేశంలో సామ్యవాద రాజ్యాన్ని ఏర్పాటు చేయడం, వస్తు ఉత్పత్తిని జాతీయం చేయడం, మెరుగైన ఆర్థిక, సామాజిక పరిస్థితులను కల్పించడం, వాక్ స్వాతంత్ర్యం, సంఘాలను ఏర్పాటు చేసుకునే అవకాశం, జాతీయ పోరాటంలో కార్మికులు పాల్గోనేట్లు చేయడం, కుల, వృత్తి, జాతి, మత వివక్షను రద్దు చేయడం వంటి అంశాలకు కట్టుబడి సమస్యల సాధనలో ముందడుగులు వేస్తున్న ఏఐటియుసీ భారత కమ్యునిస్ట్ పార్టీతో సంభందం కలిగి ఉందని సమావేశంలో ఉద్ఘాటించారు. ఈ సమావేశంలో పలువురు ఏఐటీయుసి నాయకులు ప్రసంగించారు. ఈ సమావేశంలో తెలంగాణ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు వేణుకుమార్, ఇందిరా శ్రీలక్ష్మీ, శ్రీనివాస్ చారి తదితరులు పాల్గోన్నారు. ఈనెల 31వ తేదీన ఏఐటియూసీ ఆవిర్భావ దినోత్సవాన్ని అన్ని బ్రాంచీలలో జండాను ఎగరవేసి ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు.

# ఎన్నికల సమర శంఖారావం పూరించిన ఎమ్మెల్యే ముఠా గోపాల్

**- గోపాలుడికి ముషీరాబాద్ బస్తీల జన నీరాజనం**

**- బస్తీ బస్తీకీ గులాబీ పార్టీ ప్రచారం**

**- ఐదేళ్ల పనితీరు సంతృప్తికరంగా ఉందంటున్న స్థానికులు**

**- ఉరకెలేస్తున్న బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, మద్దతుదారులు**





**ముషీరాబాద్ (ప్రశ్న న్యూస్)** ముషీరాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే ముఠా గోపాల్ సమరశంఖారావాన్ని పూరించారు. ఈ మేరకు నియోజకవర్గ పరిధిలోని బస్తీల్లో ప్రచార పర్వాన్ని ప్రారంభించారు. ఈ క్రమంలోనే కవాడిగూడ డివిజన్ హనుమాన్ దేవాలయం నుంచి కొత్త బజార్, మజీద్ గల్లి, సింగాడి కుంట, రోటరీ కాలనీ, ముగ్గుబస్తీ, మల్లయ్య హోటల్ చౌరస్తా, ఉన్ని కోట, చిత్రాల్ నగర్, భవాని నగర్, భాగ్యలక్ష్మి నగర్ బస్తీల్లో జోరుగా ప్రచారం సాగించారు. ఈ నేపథ్యంలోనే స్థానికులు, బస్తీ వాసులు, మహిళలు బీఆర్ఎస్ అభ్యర్థికి పెద్ద ఎత్తున మద్ధతు ప్రకటించారు.

## పనితీరే గెలిపిస్తుంది : ముఠా గోపాల్

సీఎం కేసీఆర్ సమర్థత, బీఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు, తమ పనితీరు మరోసారి ఎన్నికల్లో భారీ ఆధిక్యంతో గెలిపిస్తాయని ముఠా గోపాల్ ధీమా వ్యక్తం చేశారు. ఈసారి ఎన్నికల్లో నియోజకవర్గ చరిత్రలోనే అత్యంత భారీ ఓట్లు సాధించి రికార్డు క్రియేట్ చేస్తామన్నారు. మరోసారి ముషీరాబాద్ శాసనసభ్యుడిగా గెలిపించుకుంటామని ప్రజలు ఆశీర్వాదం అందజేశారని బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు జైసింహ తెలిపారు. రాష్ట్రంలో మరోసారి బీఆర్ఎస్ సర్కార్ వస్తుందని, కేసీఆర్ హ్యాట్రిక్ సీఎంగా కొనసాగుతారన్నారు.కార్యక్రమంలో గాంధీనగర్ మాజీ కార్పోరేటర్, బీఆర్ఎస్ సీనియర్ నేత ముఠా పద్మ, ముఠా నరేశ్, మహిళా నేత ముచ్చకుర్తి పద్మ, స్థానిక డివిజన్ ప్రెసిడెంట్ వల్లాల శ్యామ్ యాదవ్, కార్యదర్శి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కూకట్పల్లి కాంగ్రెస్లో అలజడి గులాబీ గూటికి నేతలు





**కూకట్ పల్లి (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రములో ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్ది జాతీయ పార్టీల్లో షాక్ పై షాక్ లు తగుల్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన రెండో జాబితా తర్వాత సమీకరణాలు ఒక్కసారిగా మారడంతో పాటు అసంతృప్తి సెగలు ఎగిసి పడుతున్నాయి.కాంగ్రెస్ పార్టీలో పని చేసే వాళ్లు ప్రజల్లో ఉన్నవాళ్లకే టికెట్ అంటూ సామాజిక న్యాయం ద్వారా టికెట్స్ ఖరారు చేస్తామని పేర్కొన్న విషయం విధితమే.బడా బాబులకు,పార్టీ అతీతుల పేర్లు ప్రకటించి చేతులు దులుపుకున్న టికాంగ్రెస్ పార్టీ కోసం కూకట్పల్లి నియోజకవర్గంలో గడిచిన 24 గంటల్లో డివిజన్ నుంచు నియోజకవర్గం స్థాయి నాయకులు గులాబీ గూటికి చేరారు.కూకట్పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు కార్యాలయంలో నిన్న 200 మంది కాంగ్రెస్ కార్యకర్తలు కారెక్కరు. నిన్న బేగంపేట్ డివిజన్ లో బూతు స్థాయి కార్యకర్తలు సమావేశం లో కృష్ణారావు మాట్లాడుతూ మల్కాజిగిరి ఎంపి టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి గడిచిన ఐదేళ్లలో ఏ ఒక్క రోజు కూడా నియోజకవర్గం ప్రజలను పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శ చేశారు. 2014 జూన్ 2న తెలంగాణ ఆవిర్భావించిన తరువాత గడిచిన 9 ఏళ్ళలో రాష్ట్ర ముఖ చిత్రాన్ని మార్చిన గొప్ప నాయకుడు సీఎం కెసిఆర్ అని, 60ఏళ్ల పాపాన్ని కడుగుతూ ప్రజల అభివృద్దే ధ్యేయంగా అహర్నిశలు కష్టపడ్డా సీఎం కెసిఆర్ కి ఏం ఇచ్చి ఋణంతీర్చుకుంటామని కొనియాడారు. దేశంలో ఉన్న 29 రాష్ట్రాల్లో ఏ 28 రాష్ట్రం లో అభివృద్ధి జరగలేదని, కేవలం తెలంగాణ రాష్ట్ర నంబర్ వన్ చేసిన ఘనుడు సీఎం కేసిఆర్ అన్నారు. సంక్షేమ పథకాల విషయంలో కూడా అట్టడుగు ప్రజలకు చేరుతున్నాయా లేదా అని నిత్యం అధికారులను అడిగి తెలుసుకుంటూ మరిన్ని పథకాలు మేనిఫెస్టోలో పెట్టి ప్రజల గుండెల్లో చిరస్మరనీయంగా మిగిలిన వ్యక్తి సీఎం కెసిఆర్. గతంలో గత ప్రభుత్వాల వల్ల మౌళిక వసతులు విషయంలో బస్తీల్లో కాలనీలో యుద్దాలు జరిగే చిత్రాలు ఎన్నో కనిపించేవని ఆయన సభా ముఖంగా వెల్లడించారు.కానీ తెలంగాణ రాష్ట్రము సిద్ధించాక విద్యుత్తు కి మంచి నీళ్ళకి రవాణా సౌకర్యాలకు, మరుగు దోడ్ల విషయంలో పెద్ద పీత వేశారు గులాబీ నేత, అందుకే కూకట్పల్లి నియోజకవర్గంలో వేలకోట్లు రూపాయలతో 9 డివిజన్ లలో ఎటువంటి మౌలిక సమస్యలు తలెట్టకుండా 80శాతం పనులు పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు.అలాగే బేగంపేట్ డివిజన్ లో స్మశానవాటిక ఆధునికరించడానికి పనులు ప్రారంభిస్తుంటే స్థానిక హైదరాబాద్ పబ్లిక్ స్కూల్యాజమాన్యం కేసులు ఞపెట్టి అంతరాయం కలిగించిన కూడా,10కోట్ల నిధులతో స్వర్గదామం వాటికను ఆధునికరణ చేశాను, ముఖ్య అతిధి ఐటీ మంత్రి కేటీఆర్ ప్రారంభం చేసిన విషయం అందరికి తెలిసిందే.

"ఆలులేదు సూలు లేదు కొడుకు పేరు సోమలింగం" అన్నట్లు టీ కాంగ్రెస్లో సీఎం రేస్ లో నేనున్నా అంటూ ఒకరి పై ఒకరు ఆరోపణలు చేస్తున్న వారిని చూసి జర మోసపోకండి, నియోజకవర్గాన్ని అహర్నిశలు కష్టపడి అభివృద్ధి చేశాను, ఓటు అడిగే హక్కు నాకే ఉందంటూ హ్యాట్రిక్ తో పాటు భారీ మెజారిటీ ఇవ్వాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు ఎంకేఆర్.నిన్న భారాసాలో చేరిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మాజీ కార్పొరేటర్ గొట్టిముక్కల వెంగళరావు. పార్టీని నమ్ముకుని ఎన్నో సేవా కార్యక్రమలు చేస్తూ ఉన్న వారికి సముచిత స్థానం ఇవ్వలేదని స్థానికేతరులకు అవకాశం కల్పించడం పట్ల బాధను వ్యక్తం చేశారు. అలాగే రాజకీయ భవిష్యత్తు కోసం బీ ఆర్ఎస్ లో చేరినట్లు ఆయన పేర్కొన్నారు. అందరితో కలివిడిగా ఉండే ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావుతో కలిసి ముందుకు సాగుతానని, గెలుపుకు మెజారిటీకి దోహద పడుతాని స్పష్టం చేశారు.

## ఓల్డ్ బోయిన్ పల్లిలో గులాబీ ప్రచారం

కూకట్పల్లి నియోజకవర్గం ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ లో మూడో రోజు పాదయాత్ర అట్టాహాసంగాసాగింది.ముందుగా చాముందేశ్వరి దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించిన ముద్ధం నర్సింహా యాదవ్ స్థానిక డివిజన్ లో ఎల్ బీ నగర్,పాముల బస్తీ, సిక్కుల బస్తీ,ఒడ్డెర బస్తీ,ఎస్సి బస్తీ ల్లో ఇంటింటికి తిరుగుతూ గులాబీ బోస్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు వివరిస్తూ ప్రచారంను ముమ్మరం చేశారు. గడిచిన 9 ఏళ్ళలో డివిజన్ ఏ స్థాయిలో అభివృద్ధి చెందిందో గమనించి ప్రజలు ఓట్ వేయాలని విజ్ఞప్తి చేశారు. సీఎం కేసిఆర్, మంత్రి కేటీఆర్,ఎమ్మెల్యే కృష్ణారావు ఈ ముగ్గురి సహకారంతో ఓల్డ్ బోయిని పల్లి డివిజన్ అభివృద్ధి చెందింది అన్న విషయం మరువద్దు అని కారు గుర్తు కు ఓట్ వేసి నియోజకవర్గానికి ఈశాన్య మూలైన ఓల్డ్ బోయిన్ పల్లి అత్యధిక మెజారిటీ తో సత్తా చాట్టాలని కోరారు. ఈకార్యక్రమం లో బేగంపేట్ డివిజన్ కార్పొరేటర్ మహేశ్వరీ శ్రీహరి,డివిజన్ ప్రెసిడెంట్ సురేష్ యాదవ్, జనరల్ సెక్రటరీ నరేష్,సీనియర్ నాయకులు తాళ్ళరాజయ్య,రఘు,బోయిన్ పల్లి మార్కెట్ మాజీ నరేందర్ గౌడ్, మాజీ కౌన్సిలర్ మక్కల నర్సింగరావు, బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు కర్రీ లావణ్య, కూకట్పల్లి మైనార్టీ అధ్యక్షుడు ఇజాజ్,డివిజన్ మైనారిటీ అధ్యక్షుడుఇర్ఫాన్,జనరల్ సెక్రటరీ మేకల హరినాథ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బుర్రి యాదగిరి, మట్టి శ్రీనివాస్, జహంగీర్, సీనియర్ నాయకులు మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# కంటోన్మెంట్ కాంగ్రెస్ లో అసంతృప్తి సెగా



**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** టీ కాంగ్రెస్ రెండో జాబితా ప్రకటనతో ఆశావాహులు రగిలిపోయారు.సికింద్రాబాద్ కంటోన్మెంట్ కాంగ్రెస్ అభ్యర్థి వెన్నెలను ప్రకటిచ్చిన తరువాత కొంత మంది పార్టీని వీడితే మరి కొందరు విలేకరుల సమావేశం లో తమ ఆవేదనను వ్యక్తం చేశారు.తిరుమలగిరి తిరుమల ఎంక్లేవ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో మోండ డివిజన్ సీనియర్ నాయకులు నగేష్ యాదవ్ మాట్లాడుతూ కంటోన్మెంట్ కాంగ్రెస్ అభ్యర్థి వెన్నెలను మార్చాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ టికెట్ సామాజిక న్యాయం ప్రకారం జరగలేదని అదికాక సర్వే ప్రకారం అంతకన్నా జరగలేదని,ఎలాంటి రాజకీయ అనుభవం లేని గద్దర్ తనయురాలు వెన్నెలకి టికెట్ కేటాయించడంను పై అభ్యంతరం వ్యక్తం చేశారు. గత 40 ఏళ్లుగా ప్రజా క్షేత్రంలో రాజకీయ అనుభవం ఉన్న మాజీ కౌన్సిలర్ జీవకన్ కు తీవ్ర అన్యాయం చేశారాని కాంగ్రెస్ హై కమాండ్ నేతలపై మడిపడ్డారు.ఇప్పటికైనా అధిష్టానం స్పందించి ఎటువంటి రాజకీయ అనుభవం లేని అభ్యర్థిని తప్పించి జీవకన్ కు న్యాయం చేయాల్ని డిమాండ్ చేశారు.లేదంటే జీవకన్ కు మల్కాజిగిరి పార్లమెంట్ (ఎంపీ) లేదా ఎమ్మెల్సీ కానీ ఇస్తామని హామీ ఇస్తే పూర్తి స్థాయిలో కాంగ్రెస్ అభ్యర్థి వెన్నెలకు మద్దతు తెలుపుతామని లేని పక్షంలో భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని నగేష్ తెలిపారు.సికింద్రాబాద్ కంటోన్మెంట్ లో అర్వ మాలల ఓటు బ్యాంకు 40శాతం పై చిలుకు ఉన్న వారికీ సమూచిత న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గున్నారు.

# బాక్స్ ఆఫ్ బోన్స్.. ఇప్పటికీ మిస్టరీగానే..!


అది 1992 మార్చి 30. అమెరికాలోని వ్యోమింగ్‌లోని థర్మోపోలిస్‌లో నివాసముంటున్న న్యూవెల్ సెషన్స్ ఇంట్లో ఉన్నట్టుండి గందరగోళం మొదలైంది. న్యూవెల్, అతడి స్నేహితులు కలసి.. ఓ పాత ట్రంకు పెట్టె తాళాన్ని పగలగొడుతున్నారు. గత ఆరేళ్లుగా అందులో ఏముందనే వారి కుతూహలం.. ఆ పనికి ఉసిగొల్పింది. తాళం ఊడింది. తలుపు తెరుచుకుంది. పాక్షికంగా కప్పిన ప్లాస్టిక్ కవర్‌ను తీసి చూస్తే.. అందులో ఒక బ్యాగ్.. ఆ బ్యాగ్‌లో ఓ మనిషి అస్థిపంజరం విడి భాగాలు ఉన్నాయి. అంతా షాక్. ఒక్కమాటలో చెప్పాలంటే గజగజా వణికిపోయారు. ఆ షాక్‌లోనే న్యూవెల్ భార్య డైసీ.. 'ఇప్పుడు ఏం చేద్దాం' అంది. 'గొయ్యి తవ్వి పూడ్చిపెట్టడం బెటర్' అన్నారంతా. అది మరింత నేరం కావచ్చని డైసీ హెచ్చరించింది. దాంతో న్యూవెల్.. ఆ ట్రంక్ పెట్టెను అక్కడ వదిలిపోయిన తన స్నేహితుడు గాబీ కోసం పరుగుతీశాడు.గాబీ ఎదురు పడగానే.. ట్రంక్ పెట్టె గురించి ఆరా తీసి.. అతడి హావభావాలను గమనించాలనుకున్నాడు. గాబీ 1986లో న్యూవెల్‌కి ఓ షెడ్‌ని అప్పగించాడు. వెళ్తూ వెళ్తూ కొన్ని వస్తువుల్ని అందులో వదిలేసి వెళ్లాడు. వాటిలో ట్రంకు పెట్టె ఒకటి. వదిలేసిన వస్తువుల్ని తీసుకెళ్లడానికి గాబీ చాలా సార్లు షెడ్‌కు వచ్చాడు కానీ..ఆ ట్రంక్ పెట్టెను తీసుకెళ్లే ప్రయత్నమైతే చెయ్యలేదు. 'ఎందుకు?' అని న్యూవెల్ అడగనూ లేదు. ఇప్పుడు గాబీని కలసిన న్యూవెల్.. 'షెడ్‌లో నువ్వు వదిలిపెట్టిన ట్రంక్ పెట్టె గుర్తుందా?' అని అడిగాడు. 'గుర్తుంది.. కానీ దాన్ని నేనెప్పుడూ తెరవలేదు. కొన్నప్పుడే దాని తాళంచెవి మిస్ అయ్యింది. డమ్మీ కీస్‌తో చాలా సార్లు ట్రై చేశా.. కానీ ఓపెన్ కాలేదు..' అంటూ ఎలాంటి తొణుకూ బెణుకూ లేకుండా సమాధానమిచ్చాడు గాబీ.అందులో మనిషి అస్థిపంజరం ఉందని న్యూవెల్ చెప్పగానే.. 'వేళాకోళాలు వద్దు బ్రదర్' అంటూ పెద్దగా నవ్వాడు గాబీ. తాను తమాషా చేయడం లేదని నమ్మించడానికి న్యూవెల్‌కి చాలా సమయమే పట్టింది. అయితే గాబీ సమాధానాల మీద న్యూవెల్‌కి నమ్మకం కుదరలేదు. వెంటనే న్యూవెల్.. జాన్ లమ్లీ అనే అధికారి సాయాన్ని కోరాడు. అతడి సమక్షంలోనే వివిధ పరీక్షల కోసం అస్థిపంజరం ల్యాబ్‌కి తరలింది. ఎడమ పుర్రెలో, ఎడమ భుజంలో బుల్లెట్స్ ఉన్నట్లు ఎక్స్‌రేలు తేల్చాయి. దాంతో పుర్రె ఆకారాన్ని బట్టి చనిపోయిన వ్యక్తి ఊహచిత్రాలను గీయించి .. విడుదల చేశారు పోలీసులు. దీనిపై పత్రికలు కూడా ప్రత్యేక శ్రద్ధచూపించాయి.లమ్లీ వెంటనే.. గాబీని కలసి, తన స్టైల్‌లో ప్రశ్నించాడు. అప్పుడు కూడా గాబీ తడబడలేదు. 'చాలా సార్లు పెట్టె ఓపెన్ చేయడానికి ప్రయత్నించాను. కానీ కుదర్లేదు. దాన్ని ఎక్కడ కొన్నానో గుర్తులేదు. కానీ.. అది 1973 నాటి పెట్టె' అని బదులిచ్చాడు. దాంతో వెంటనే లమ్లీ.. అస్థిపంజరాన్ని చెయెన్నేలోని వ్యోమింగ్ స్టేట్ క్రైమ్ ల్యాబ్‌కు అప్పగించాడు. అక్కడి ల్యాబ్ అధికారి శాండీ మేస్.. ఆ అస్థిపంజరం ఒక పురుషుడిదని, సుమారు 5.9 పొడవు ఉంటాడని తేల్చాడు. అప్పుడే దర్యాప్తు చేస్తున్న అధికారులకు.. గాబీ మిసిసిపీలో ఆత్మహత్య చేసుకున్నాడనే వార్త అందింది. దాంతో ఈ హత్యకు గాబీకి కచ్చితంగా సంబంధం ఉందని తేలినా.. గాబీ లేకుండాపోవడంతో ట్రంక్ పెట్టె కేసుకు బ్రేక్ పడినట్లయింది. అప్పట్లో




లయోవా వాసి షెల్లీ స్టాట్లర్(16), ఆమె తండ్రి ఈ కేసుపై ప్రత్యేక దృష్టి పెట్టారు. 'బహుశా ఆ అస్థిపంజరం మీ తాత జోసెఫ్ ముల్వానీది కావచ్చ'ని స్టాట్లర్ తండ్రి పదేపదే అనుమానించాడు. అయితే అప్పట్లో స్టాట్లర్ పెద్దగా పట్టించుకోలేదు. ఏళ్లు గడిచేకొద్దీ.. స్టాట్లర్‌కు తన కుటుంబ చరిత్రపై ఆసక్తి పెరిగింది. ఒకసారి తన అమ్మమ్మ మేరీ అలైస్.. తన భర్త జోసెఫ్ ముల్వానీని తన కొడుకు జాన్ డేవిడ్ మోరిస్ చంపేసి ఉంటాడని బాధపడింది. తన తాత గురించి ఎన్నో ఎంక్వైరీలు చేసిన స్టాట్లర్‌కు 2017 వచ్చేసరికి.. ఆ అస్థిపంజరం తన తాత జోసెఫ్‌దేననే నమ్మకం బలపడింది. వెంటనే తన తల్లి కేథరిన్ డీఎన్‌ఏతో సరిచూడాలని అధికారులకు సిఫారసు చేసింది. అదే ఏడాది అక్టోబర్ 19న కేథరిన్ నుంచి డీఎన్‌ఏ నమూనా తీసుకున్నారు అధికారులు. అనుకున్నట్లే ఆ అస్థిపంజరం జోసెఫ్ ముల్వానీదే కావడంతో జాతీయస్థాయిలో ఈ కేసు మరోసారి వార్తలకు ఎక్కింది. జోసెఫ్ ముల్వానీ ఎవరో కాదు.1941 నాటి ఇల్లినాయిస్ నేషనల్ గార్డ్‌లోని 130వ పదాతిదళంలో సభ్యుడు. 2వ ప్రపంచ యుద్ధం సమయంలో పసిఫిక్ థియేటర్‌కి పోరాటయోధుడిగా వెళ్లాడు. తర్వాత కాలిఫోర్నియాలో రైల్‌రోడ్ వర్కర్ అయ్యాడు. మేరీ అలైస్‌ను వివాహం చేసుకున్నాడు. కేథరిన్, ఓఓ, పాట్రిక్ అనే ముగ్గురు పిల్లలు కూడా ఉన్నారు.

మరి మోరిస్ ఎవరు? మేరీ అలైస్ మొదటి భర్త కొడుకే జాన్ డేవిడ్ మోరిస్. 1963లో జోసెఫ్ లయోవాలో ఇల్లు కొని, అందులోకి కుటుంబంతో సహా మకాం మార్చాడు. ఉన్నట్టుండి జోసెఫ్ అదృశ్యమయ్యాడు. అప్పుడే 16 ఏళ్ల మోరిస్.. జోసెఫ్‌ను హత్య చేసి పాతిపెట్టి ఉంటాడని, ఆ తర్వాత తవ్వి శరీరభాగాలను పెట్టెలో పెట్టి.. థర్మోపోలిస్ తీసుకుని వెళ్లి ఉంటాడని స్టాట్లర్ కుటుంబం భావించింది.ఇక్కడ ట్విస్ట్ ఏంటంటే.. మోరిస్, గాబీ ఒక్కరే కావడం. మోరిస్ ఒక్కో ప్రాంతంలో ఒక్కో పేరుతో చలామణీ అయ్యాడని దర్యాప్తులో తేలింది. దాంతో గాబీ ఆత్మహత్య కూడా ఒక డ్రామా కావచ్చనే అనుమానాలు బలపడ్డాయి. అయితే నిజం బయటపడక మునుపే.. న్యూవెల్(ట్రంక్ పెట్టె ఓపెన్ చేసిన వ్యక్తి) 2003న, 2009లో మేరీ అలైస్(జోసెఫ్ భార్య) కన్నుమూశారు. 2019 మార్చి 29న వ్యోమింగ్‌లోని బల్లార్డ్ ఫ్యునరల్ హోమ్‌లో జోసెఫ్ కుటుంబ సమక్షంలో పూర్తి సైనిక స్మారక లాంఛనాలతో గౌరవప్రదంగా జోసెఫ్ అంత్యక్రియలు జరిగాయి. మొత్తానికీ ఈ కథలో గాబీ అలియాస్ మోరిస్ ఏమయ్యాడు? అసలు స్టెప్ ఫాదర్ అయిన జోసెఫ్‌ను ఎందుకు చంపాడు? అనేది మాత్రం మిస్టరీగానే మిగిలిపోయింది.

# ఇవి కూడా అల్జైమర్స్ లక్షణాలేనట!!



మామూలు మతిమరపునకు, అల్జైమర్స్‌కీ తేడా చాలామందికి తెలిసిందే. అయినా చెప్పుకోవాలంటే ఏదైనా ఒక వస్తువు ఎక్కడ పెట్టామో మరచిపోవడం మతిమరపు అయితే... అసలు ఆ వస్తువనేదొకటుంటుందనే కాన్సెప్ట్‌నే మరచిపోవడం అల్జైమర్స్. ఉదాహరణగా చెప్పాలంటే... కారు తాళాలను మరచిపోవడం మతిమరపైతే... అసలు కారు డ్రైవింగ్‌నే మరచిపోవడం అల్జైమర్స్ అనుకోవచ్చు. పెద్ద వయసు వచ్చాక చేసే ఆ ఐదు రకాల పనులు అల్జైమర్స్‌ను సూచిస్తాయంటున్నారు లాస్ ఏంజిలిస్‌లోని యూనివర్సిటీ ఆఫ్ సదరన్ కాలిఫోర్నియా (యూఎస్‌సీ)కు చెందిన పరిశోధకులు. వారు చెప్పేదాన్నిబట్టి... కాస్త వయసు పైబడ్డాక చేసే పనులు వారిలో అల్జైమర్స్ వచ్చే సూచనలను పట్టి ఇస్తుంటాయని యూఎస్‌సీ అధ్యయనవేత్తలు చెబుతున్నారు. వాటిల్లో కొన్ని సూచనలివి...

1. దుస్తులు తొడుక్కోవడంలో శుభ్రత పాటించకపోవడం, బట్టలు నీట్‌గా ధరించకపోవడం... వీళు పొందిగ్గా కాకుండా నిర్లక్ష్యంగా, మురికిగా దుస్తులు తొడుక్కుంటుంటారు.
2. పార్కింగ్ చేస్తున్నప్పుడు వాహనాన్ని కుదురుగా కాకుండా... ఎలా పడితే అలా పార్కింగ్ చేస్తుంటారు.
3. మంచి ఆరోగ్యకరమైన హాస్యాన్నీ, మంచి అభిరుచితో ఉండే హ్యూమర్ ను కాకుండా... ఒకరు బాధిస్తుంటే ఇతరులు బాధపడుతుంటే చూసి ఆనందించే తరహా హాస్యాన్ని (బ్యాడ్ టేస్ట్ హ్యూమర్ ను / అపహాస్యాలను) ఇష్టపడుతుంటారు.
4. అందరి ముందూ మాట్లాడే సమయంలో పాటించాల్సిన నియమాలు పాటించకపోవడం వంటివి చేస్తుంటారు. ఉదాహరణకు మాట్లాడే సమయంలో విచక్షణ పాటించకుండా ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడటం, పిల్లల ముందు మాట్లాడకుండా ఉండాల్సినవి కూడా మాట్లాడటం, వారి ముందర ఉచ్చరించకుండా ఉండాల్సిన అవాచ్యాలను, అశ్లీల పదాలను పలుకుతుంటారు.
5. అన్నింటికంటే ముఖ్యంగా ఇవ్వకూడని వారికి ఇష్టం వచ్చినంత పెద్దమొత్తంలో డబ్బులు ఇస్తుంటారు. ఇలా చేయడం ద్వారా కొన్ని సమస్యల్లోనూ చిక్కుకుంటుంటారు. కాబట్టి ఓ వయసు దాటక ఇవన్నీ అసంకల్పితంగానూ, చాలా ఎక్కువగానూ చేస్తూ ఉంటే... ఎందుకైనా మంచిది... ఒకసారి డాక్టర్ / న్యూరాలజిస్ట్‌కు చూపించడం చాలా మేలు చేసే అంశం.

# ఇవన్నీ కలిపి బోన్‌లెస్ చికెన్ ముక్కల్ని బొగ్గు మీద కాల్చి తింటే!

చికెన్ కర్రీ, చికెన్ బిర్యానీ బోర్ కొట్టాయా? అయితే బోన్‌లెస్ చికెన్ ముక్కలతో ఇలా ఇండోనేషియన్ వంటకాన్ని ఇంట్లోనే తయారు చేసుకోండి!ఇండోనేషియన్ సటే

**తయారీకి కావలసిన పదార్థాలు:** బోన్‌లెస్ చికెన్ ముక్కలు కేజీ,కబాబ్ స్టిక్స్ ఆరు (చల్లటి నీటిలో రెండు గంటలపాటు నానబెట్టుకోవాలి,కీరా ఒకటి, ఉల్లిపాయ ఒకటి,ఆయిల్ వేయించడానికి సరిపడా.

**మ్యారినేషన్ కోసం:** నూనె మూడు టేబుల్ స్పూన్లు,నిమ్మగడ్డి రెండు రెమ్మలు,వెల్లుల్లి రెబ్బలు రెండు,పసుపు రెండు టీస్పూన్లు,ధనియాల పొడి టీస్పూను,కారం టీస్పూను,ఉప్పు రుచికి సరిపడాతేనె రెండు టేబుల్ స్పూన్లు,

**తయారీ...:** చికెన్ ముక్కలను శుభ్రంగా కడిగి.. మ్యారినేషన్ కోసం తీసుకున్న పదార్థాలన్నీ వేసి కలిపి ఆరుగంటలపాటు నానబెట్టుకోవాల.నానిన చికెన్ ముక్కలను కబాబ్ స్టిక్స్‌కు గుచ్చి బొగ్గు మీద కాల్చాలి.


రెండు పక్కల కాలిన తరువాత కొద్దిగా ఆయిల్ రాసి మరో ఐదు నిమిషాలు మగ్గనివ్వాలి.కీరా, ఉల్లిపాయ ముక్కలు, ఏదైనా సాస్‌తో వేడివేడిగా సర్వ్ చేసుకోవాలి.



బరువు తగ్గడానికి తీసుకునే ఆహార పానీయాల్లో గ్రీన్ టీ మెరుగ్గా పనిచేస్తుంది. గ్రీన్ టీ ఎంత పాపులర్ అంటే, 'డైట్' అనే పదాన్ని ప్రస్తావించినప్పుడు, గ్రీన్ టీ అందులో తప్పకుండా ఉంటుంది" అని న్యూట్రిషనిస్టులు, డాక్టర్లు చెబుతున్నారు.కామెల్లియా సినెన్సిస్ మొక్క నుండి తయారైన గ్రీన్ టీకి.. ఆకుపచ్చ రంగు కారణంగా దానికి ఆ పేరు వచ్చింది. యాంటీ ఆక్సిడెంట్ల పవర్‌హౌస్‌గా పేరు తెచ్చుకున్న గ్రీన్ టీ నిజంగా బరువు తగ్గడంలో ఎంతవరకూ సహాయపడుతుందో తెలుసుకుందాం?గ్రీన్ టీ వల్ల ఇన్సులిన్ సెన్సిటివిటీ పెరుగుతుందని పరిశోధనలు చెబుతున్నాయి. టైప్ 2 డయాబెటీస్ వచ్చే రిస్క్ తగ్గుతుందని ఈ పరిశోధనల వల్ల తెలుస్తోంది. దంతాల ఆరోగ్యానికి గ్రీన్ టీ బాగా పని చేస్తుంది. నోటి దుర్వాసన, దంతక్షయం, వివిధ రకాల చిగుళ్ళ వ్యాధులు కలిగించే బ్యాక్టీరియాని గ్రీన్ టీలో ఉండే యాంటీ ఆక్సిడెంట్స్ నశింప చేస్తాయి. నోటి కాన్సర్ వచ్చే రిస్క్‌ని కూడా గ్రీన్ టీ తగ్గించగలదని తెలుస్తోంది.-బరువు తగ్గడానికి గ్రీన్ టీ పరోక్షంగా ఉపయోగపడుతుంది. ఎందుకంటే వేడి లిక్విడ్ తాగడం వలన ఆహారం తీసుకోవాలనే కోరికను తగ్గిస్తుంది. అలా అని గ్రీన్ టీలో తేనెను అతిగా జోడించ కూడదు.

## గ్రీన్ టీ ఎంత మంచిది? నిజంగానే బరువు తగ్గుతారా?





# క్యాన్సర్ మందుతో గుండెపోటుకూ చికిత్సా!?

అదో క్యాన్సర్ మందు. కానీ ఓ పరిశోధనలో భాగంగా వాడినప్పుడు అది గుండెపోటునూ నివారించనున్నట్లు తేలింది. కాకపోతే ప్రస్తుతం ఎలుకల మీద. అది మానవుల్లోనూ అదే తరహాలో పనిచేయనుందని నిర్ద్వంద్వంగా తేలడంతో భవిష్యత్తులో గుండెపోటునూ నివారించగలదనే ఆశాభావం శాస్త్రవేత్తల్లో వ్యక్తమవుతోంది. అదే జరిగితే భవిష్యత్తులో దాదాపుగా గుండెపోట్లు పూర్తిగా నివారితమయ్యే అవకాశం ఉంది. అదెలాగో చూద్దాం.'మైటోజెన్ యాక్టివేటెడ్ కైనేజ్ ఇన్హిబిటర్' అనేది ఒక ఎంజైమ్ వంటి జీవరసాయనం. దీన్నే సంక్షిప్తంగా 'ఎమ్‌ఈకే ఇన్హిబిటర్' పిలుస్తారు. ఇది మెలనోమా అనే చర్మ క్యాన్సర్, మలద్వార పెద్దపేగు క్యాన్సర్ వంటి కొన్ని క్యాన్సర్లలో ఓ ఔషధంగా ఉపయగపడుతుంది. ఈ క్యాన్సర్లకు గురైనప్పుడు... అవి విపరీతంగా, అసంఖ్యాకంగా పెరిగిపోయేందుకు కొన్ని రకాల హార్మోనులు దోహదం చేస్తుంటాయి. ఎమ్‌ఈకే ఇన్హిబిటర్... ఆ హార్మోన్లకు అడ్డుపడి... ఆ క్యాన్సర్ గడ్డలు పెరగకుండా చేస్తుంది. ఇలా క్యాన్సర్ గడ్డల పెరుగుదలను ఆపేసే ఇదే ఔషధం... ఇప్పుడు గుండెపోటునూ నివారిస్తుందని పరిశోధకులు ఆశిస్తున్నారు.

### గుండెపోటులో ఏం జరుగుతుంది? ఎందుకొస్తుంది?


గుండెకు కూడా రక్తం అవసరం. దాని ద్వారానే గుండె కండరానికి పోషకాలు, ఆక్సిజన్ అందుతుంటాయి. గుండె కండరానికి రక్తాన్ని సరఫరా చేసే ధమనులను 'కరొనరీ ఆర్టరీస్' అంటారు. వయసు పెరుగుతున్న కొద్దీ రక్తనాళాల్లో ఎంతోకొంత కొవ్వులు చేరుతుంటాయి. ఇలా చేరే కొవ్వులను 'ప్లాక్' అంటుంటారు. మిగతా రక్తనాళాల్లో ప్లాక్ చేరడం అంత త్వరగా అనర్థాలు కలిగించకపోవచ్చుగానీ... గుండె కండరానికి అవసరమైన రక్తం అందకపోతే అది చచ్చుబడిపోవడం వెంటనే ప్రారంభమవుతుంది. ఒకసారి చచ్చుబడిన కండరం మళ్లీ నార్మల్‌గా మారడం దాదాపుగా జరగదు. అలా కండరం చచ్చుబడిపోవడంతో గుండె నుంచి మిగతా అన్ని అవయవాలకూ రక్తప్రసరణ తగ్గిపోతుంది. ఫలితంగా మిగతా అన్ని అవయవాలూ (ముఖ్యంగా మెదడు) చచ్చుబడిపోతాయి. దాంతో మరణం సంభవిస్తుంది.

### శాస్త్రవేత్తలు ఏం చూశారంటే...?

ఇటీవల శాస్త్రవేత్తలు ఓ పరిశోధన నిర్వహించారు. కొన్ని ఆరోగ్యకరమైన ఎలుకలకు రెండు వారాల పాటు ప్రతిరోజూ ఆ మందును ఇంజెక్షన్‌తో ఇస్తూ పోయారు. అటు తర్వాత గుండె ప్రధాన గదుల పనితీరును నిశితంగా పరిశీలించారు. గుండె ఛాంబర్లలోకి ఎంత రక్తం వస్తోంది... అదంతా సమర్థంగా పంప్ అవుతోందా లేదా అన్న అంశాన్నీ జాగ్రత్తగా చూశారు. మందు ఇవ్వని ఎలుకల కంటే మందు వాడిన ఎలుకల్లో 7.7 ఎమ్‌ఎల్ రక్తం అదనంగా ప్రవహించడాన్ని గమనించారు.ఇంజెక్షన్ ఇవ్వని వాటిల్లో 16 ఎమ్‌ఎల్ తగ్గింది. అంతేకాదు... గుండెపోటుకు గురైన ఎలుకలకూ ఇదే మందు ఇచ్చి చూసినప్పుడు వాటిలో దాదాపు 90 శాతం ఎలుకలు మరో రెండు వారాలపాటు మామూలుగానే జీవించాయి. ఇవ్వని ఎలుకల్లో కేవలం 70 శాతమే రెండు వారాలు బతికాయి. ఈ ఫలితాలు పరిశోధకులను సంభ్రమాశ్చర్యాలకు గురిచేయడంతో పాటు మరిన్ని కొత్త పరిశోధనలకు దారులు తెరిచాయి. బ్రిటిష్ హార్ట్ ఫౌండేషన్ నిధులు అందించి, నిర్వహించిన ఈ పరిశోధనలో పాలు పంచుకున్న ప్రొఫెసర్ పావులో మదేదూ మాట్లాడుతూ... "ఈ ఫలితాలు మమ్మల్ని ఎంతగానో అబ్బురపరిచాయి.హార్ట్ అటాక్‌లో గుండె కండరానికి పోషకాలు అందక అది మరణిస్తుంది. కానీ ఈ మందు ఇవ్వడం వల్ల తగిన సమయంలోనే (విత్ ఇన్ ద క్రిటికల్ టైమ్) కొత్త రక్తనాళాలు పుట్టుకురావడం... గుండె కండరాన్ని చచ్చుబడనివ్వకుండా చేయడం జరిగాయి. మానవుల గుండె కండరాలపైనా ఇది అలాంటి ఫలితమే కలిగించనుందని మా ప్రాథమిక పరిశీలనలో వెల్లడయ్యింది" అని పేర్కొన్నారు. ఈ పరిశోధన ఫలితాలన్నీ 'జర్నల్ ఆఫ్ క్లినకల్ ఇన్వెస్టిగేషన్' అనే ప్రముఖ మెడికల్ జర్నల్‌లో చోటుచేసుకున్నాయి. ఈ పరిశోధనల నేపథ్యంలో కొద్దిరోజుల్లో ఇదే తరహా పరిశోధనలను మానవులపైనా నిర్వహించేందుకు (హ్యూమన్ ట్రయల్స్‌కు) సన్నాహాలు జరుగుతున్నాయి.

### ఎమ్‌ఈకే ఇన్హిబిటర్ ఏం చేస్తుంది?

గుండెపోటు వచ్చిన వెంటనే 'ఎమ్‌ఈకే' ఇన్హిబిటర్ మందును ఇంజెక్షన్ రూపంలో బాధితులకు ఇవ్వగానే ఆరోగ్యకరమైన రీతిలో గుండెకు రక్తం సరఫరా జరగడం మొదలవుతుంది. దాంతో గుండెకండరం చచ్చుబడిపోదు. ఫలితంగా గుండెపోటు ప్రమాదం చాలావరకు తగ్గుతుంది.



### ఇదెలా జరుగుతుందంటే...

ఎమ్‌ఈకే ఇన్హిబిటర్స్ రక్తంలోకి ప్రవేశించగానే... రక్తనాళాల చుట్టూ అల్లుకుపోయి ఉండే 'పెరీసైట్స్' అనేమూలకణాలను 'రీ%--%ప్రోగ్రామింగ్' చేస్తాయి. దీని ఫలితంగా ఆరోగ్యకరమైన అనేక కొత్త రక్తనాళాలు పుట్టుకొస్తాయి. దాంతో రక్తంలో కొవ్వు పేరుకోవడంతో మూసుకుపోయిన రక్తనాళాలే కాకుండా... రక్తప్రవాహం సాఫీగా జరగడానికి అనేక కొత్త కొత్త, ప్రత్యామ్నాయ రక్తనాళాలు ఉంటాయి. వీటి నుంచి ఎలాంటి అంతరాయం లేకుండా గుండె కండరానికి రక్తం సరఫరా అవుతూ ఉంటుంది. అలా గుండెపోటు నివారితమవుతుంది.

ప్రజాప్రశ్న

హైదరాబాద్, సోమవారం 30,అక్టోబర్ , 2023

# వివేక్ వెంకటస్వామి పార్టీ మారనున్నాడా.?

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఎన్నికల నేపథ్యంలో బీజేపికి షాక్ ల మీద షాక్ లు తగ్గుతున్నాయి.మొన్నటి వరకు బీఆర్ఎస్ కి గట్టి పోటీ మేమే అంటు కాలర్ లు ఎదురేసుకొని తిరిగిన బీజేపీ పార్టీ నేతల్లో ప్రస్తుతం జోష్ తగ్గిపోయిన పరిణామాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి ప్రస్తుతం కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ కు దీటుగా ప్రచారంలో దూసుకు పోతున్నారు. అయితే చాలా రోజుల నుండి బీఆర్ఎస్, బీజేపీ పార్టీల నుండి కాంగ్రెస్ లోకి వలసలు పెరుగుతున్నాయి. ఈ మధ్యనే కాంగ్రెస్ ని వీడి బీజేపిలోకి వెళ్లిన చాలా మంది నేతలు మళ్లీ సొంతగూటిలో చేరుతున్నారు. అలాంటి వారిలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఒకరు. అయితే ఈయనతో పాటు వివేక్ వెంకటస్వామి కూడా కాంగ్రెస్ లోకి వస్తారు అని ప్రచారం జరిగినప్పటికీ అందులో నిజం లేదని తెలింది. కాని తాజాగా రేవంత్ వివేక్ ల రహస్య భేటీ బయటపడడంతో బీజేపికి మరోసారి గట్టి షాక్ తగలబోతున్నట్టు తెలుస్తోంది. ఎన్నికల ప్రచారంలో మునిగిపోయిన తెలంగాణ కాంగ్రెస్ పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి తాజాగా వివేక్ వెంకటస్వామి తో దాదాపు గంటన్నర పాటు రహస్యంగా భేటీ అయినట్టు తెలుస్తోంది. వివేక్ వ్యవసాయ క్షేత్రంలో రేవంత్ రెడ్డి ఆయనతో మాట్లాడారని సమాచారం. అయితే ఈ సమావేశంలోపాల్గోనేందుకుగన్ మెన్ లు కూడా లేకుండా కేవలం ఒంటరిగానే రేవంత్ రెడ్డి వివేక్ వెంకట స్వామితో భేటీ అవ్వడం ప్రస్తుతం రాజకీయాల్లో చర్చనీయాంశమైంది. దాదాపు గంటన్నర పాటు తన ఎన్నికల ప్రచారాన్ని వదులుకొని వివేక్ వెంకటస్వామితో పార్టీలోకి రావాలనే విషయంపై మంతనాలు జరిపినట్టు సమాచారం. ఇక తమ పార్టీలోకి వివేక్ వెంకటస్వామిని ఆహ్వానించగా ఆయన కూడా రేవంత్ రెడ్డి మాటలపై సానుకూలంగానే స్పందించినట్లు తెలుస్తోంది.ఇక రెండు మూడు రోజుల్లో తన రాజకీయ భవిష్యత్తుపై నిర్ణయం తీసుకుంటానని వివేక్ వెంకటస్వామి తెలిపినట్టు సమాచారం. అయితే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, వివేక్ వెంకటస్వామి, డీకే అరుణ, విజయశాంతి లాంటి చాలా మంది బీజేపీ లో కొనసాగిన వాళ్ళు కేసీఆర్ ని గద్దె దించడమే లక్ష్యంగా బీజేపీ లో చేరారు. కానీ బీజేపీ అధిష్టానం కేసీఆర్ కి సానుకూలంగా ఉన్నట్లు ప్రవర్తించడంతో అసంతృప్తితో ఉన్న ఈ నేతలందరు కాంగ్రెస్ లోకి వెళ్లాలనే ఆలోచనలో ఉన్నట్టు తెలుస్తోంది.ఇప్పటికే రాజగోపాల్ రెడ్డి వచ్చినప్పటికీ వివేక్ వెంకటస్వామి కూడా రాబోతున్నట్టు సమాచారం. అలాగే విజయశాంతి కూడా ఈ మధ్యకాలంలో పార్టీ ప్రచారానికి కాస్త దూరంగా ఉంటుంది.ఇక త్వరలోనే విజయశాంతి కూడా బీజేపీ పార్టీ ని వీడి కాంగ్రెస్ లోకి రాబోతున్నట్టు తెలుస్తోంది. ఏది ఏమైనప్పటికీ ప్రస్తుతం రేవంత్ రెడ్డి వివేక్ వెంకటస్వామి తో రహస్యంగా భేటీ అవ్వడం రాజకీయంగా ప్రాధాన్యతను సంతరించుకుంది. మరి ముందు ముందు ఎవరు ఏ పార్టీకి షాక్ ఇవ్వనున్నారో వేచి చూడాల్సిందే.

# విజయనగరంలో ఘోర రైలు ప్రమాదం

చెందినట్టు తెలుస్తుండగా అందులో ఒక మహిళ మృతదేహాన్ని గుర్తించారు. మరోవైపు చాలా మంది ప్రయాణికులు తీవ్ర గాయాలపాలైనట్టు తెలుస్తోంది. ప్రమాద స్థలం క్షతగాత్రుల ఆర్తనాదాలతో దద్దరిల్లుతోంది. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. అయితే సమాచారం అందుకున్న అధికారులు హుటాహుటిన ఘటనా స్థలికి చేరుకుని సహాయ చర్యలు చేపట్టారు. ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది కూడా రంగంలోకి దిగి సహాయక చర్యలను ముమ్మరం చేశారు. కాగా విద్యుత్ వైర్లు తెగిపోవటంతో ప్రమాద స్థలం మొత్తం అంధకారం అలుముకుంది. దీంతో సహాయక చర్యలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. సెల్‌ఫోన్ల వెలుగుల్లోనే సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ప్రమాద స్థలం రెండు రైల్వే స్టేషన్ల మధ్య ఉండటంతో అంబులెన్సులు కూడా చేరుకోటానికి ఇబ్బంది ఏర్పడినట్టు తెలుస్తోంది. కాగా ఇప్పటికే చుట్టు పక్కల ప్రాంతాల నుంచి 14 అంబులెన్సులు ఘటనా స్థలికి చేరుకున్నాయి. కాగా 35 మంది క్షతగాత్రులను ఆస్పత్రులకు తరలించినట్టు సమాచారం. మంత్రి బొత్స సత్యనారాయణ కూడా ప్రమాద స్థలికి చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షించారు. మరోవైపు బోగీల్లో ప్రయాణికులు ఎక్కువ సంఖ్యలో ఉండటంతో చాలా మంది తీవ్రంగా గాయపడినట్టు తెలుస్తోంది. బాధితుల్లో చిన్నారులు కూడా ఉన్నట్టు తెలుస్తోంది. క్షతగాత్రులందరిని వీలైనంత తొందరగా ఆస్పత్రులకు తరలించే ప్రయత్నం చేస్తున్నారు. క్షతగాత్రులను స్థానిక ఆస్పత్రులతో పాటు పరిస్థితి విషమంగా ఉన్నవారిని విజయనగరం ప్రభుత్వ హాస్పిటల్ కు విశాఖ కేజీహెచ్‌కు తరలిస్తున్నారు. అయితే బోగీలు తుక్కు తుక్కు కావటంతో బోగీ శిథిలాల కింద ఎంత మంది చిక్కుకున్నారు ఎంత మందికి పరిస్థితి ప్రాణాపాయ స్థితిలో ఉన్నారన్నది తెలుసుకోవటం అధికారులకు కష్టంగా మారింది. గ్యాస్ కట్టర్లతో బోగీలను కట్ చేసి చిక్కుకున్న వారిని వెలికి తీసే ప్రయత్నం చేస్తున్నారు. చీకటిగా ఉండటం, బోగీల శిథిలాల కింద ఎంత మంది చిక్కుకున్నారన్నది తెలియకపోవటంతో ప్రమాద తీవ్రతను అధికారులు అంచనా వేయలేకపోతున్నారు. మరోవైపు విజయనగరం కలెక్టరేట్‌లో కంట్రోల్ రూం ఏర్పాటు చేశారుఅధికారులు. ఈ ప్రమాదంతో విజయనగరం వైపు వెళ్లే పలు రైళ్లను అధికారులు నిలిపేశారు.

## రైలు ప్రమాదంపై ఏపీ సీఎం జగన్ దిగ్భ్రాంతి

విజయనగరం జిల్లా కంటకాపల్లి వద్ద జరిగిన రైలు ప్రమాదంపై సీఎం వైఎస్ జగన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విశాఖపట్నం నుంచి రాయగడ వెళ్తున్న ప్యాసింజర్ రైలు పట్టాలు తప్పడంతో ప్రమాదం జరిగినట్టుగా ప్రాథమిక సమాచారం వచ్చిందన్నారు. నాలుగు బోగీలు పట్టాలు తప్పినట్టుగా అధికారులు సీఎం జగన్ కు వివరించారు. కాగా, అదే లైనులో వెళ్తున్న విశాఖ పలాస ఎక్స్ ప్రెస్ రైలు.. రాయగడ వెళ్తున్న ప్యాసింజర్ రైలును ఢీకొట్టడంతో ప్రమాద తీవ్రత పెరిగింది. రైలు ప్రమాదంలో బాధితులకు వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని సీఎం జగన్ ఆదేశించారు. రైలు ప్రమాద బాధితుల సహాయం కోసం, సమాచారం అందించడం కోసం విజయనగరం కలెక్టర్ స్ నాగలక్ష్మి కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేశారు.– బాధితుల సహాయ సమాచారం కోసం కలెక్టర్ కార్యాలయంలో 9493589157 తో హెల్ప్ లైన్ నంబర్ ఏర్పాటు– బాధితుల సహాయ సమాచారం కోసం ఏర్పాటు చేసిన రైల్వే హెల్ప్ లైన్ నంబర్ 8978080006 కు కాల్ చేసి సమాచారం తెలుసుకోవచ్చు అని జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి సూచించారు. రాయగడ ఎస్ ప్రెస్ రైల్ ప్రమాద ఘటనపై విశాఖ రైల్వే స్టేషన్ లో హెల్ప్ లైన్ ఏర్పాటు.

## హెల్ప్ లైన్ నెంబర్లు ఇవే

**0891 2746330, 08912744619 ఎయిర్ టెల్ 81060 53051 8106053052**
**బీఎస్ ఎన్ ఎల్ 8500041670 8500041671**

# కాంగ్రెస్‌కు నాగం రాజీనామా

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కీలక నేత, మాజీ మంత్రి నాగం జనార్దన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అధ్వాన్న స్థితికి వచ్చిందని నాగం విమర్శించారు. పార్టీలో జరుగుతున్న పరిణామాలు బాధ కలిగిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌లో పొద్దున చేరిన వాడికి సాయంత్రం టికెట్ ఇచ్చారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. 'ఏవడో సర్వే చేస్తే, నాకు అనుకూలంగా లేదని చెప్పాడట. తెలంగాణలో ముఖ్య నాయకుడిని నేను. ఇంట్లో కూర్చొని సర్వే చేయటం కాదు. నియోజకవర్గానికి వచ్చి సర్వే చేయండి' అంటూ నాగం మండిపడ్డారు. నాగర్ కర్నూల్‌లో ఎవరో చిల్లర వాడికి టికెట్ ఇచ్చారంటూ ఎద్దేవా చేశారు. ఆయన ఎవరో నియోజకవర్గంలో కూడా తెలియదంటూ ఘాటు విమర్శలు చేశారు. అందుకే రెండు రోజులుగా ఆలోచించి, పార్టీకి రాజీనామా చేశాన ని తెలిపారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మంత్రి హరీష్ రావు ఆదివారం (అక్టోబర్ 29) సాయంత్రం గచ్చిబౌలిలోని నాగం జనార్దన్ రెడ్డి నివాసానికి వెళ్లి ఆయనతో సంప్రదింపులు జరిపారు. అనంతరం మీడియాతో మాట్లాడిన కేటీఆర్ 'నాగం పుట్టుకతో తెలంగాణ వాది' అన్నారు. నాగం, కేసీఆర్ మధ్య నాలుగు దశాబ్దాలుగా అనుబంధం ఉందని చెప్పారు. పార్టీలో ఆయనకు స ముచిత గౌరవం కల్పిస్తామని ప్రకటించారు. తన అనుచరులు, కార్యకర్తల అభీష్టం మేరకు బీఆర్ ఎస్ పార్టీలో చేరేందుకు నిర్ణయం తీసుకున్నానని నాగం జనార్దన్ రెడ్డి తెలిపారు. ప్రగతి భవన్‌లో నేడు ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలవనున్నట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రి కేసీఆర్‌తో మాట్లాడిన తర్వా త పూర్తి వివరాలు వెల్లడిస్తానని నాగం అన్నారు. మంచి ముహూర్తం చూసుకొని బీఆర్ఎస్‌లో చేం తానని ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు రాసిన లేఖను మీడియా ప్రతినిధులకు అందజేశారు. నాగర్‌కర్నూల్ స్థానం నుంచి కాంగ్రెస్ టికెట్ ఆశించిన నాగం జనార్దన్ రెడ్డి టికెట్ దక్కకపోవడంతో కొద్దిరోజులుగా పార్టీ నాయకత్వంపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేస్తున్నారు. ఈ క్రమంలో తన అనుచరులతో చర్చలు జరిపారు. అనంతరం కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.

## ఒంటరిగానే బరిలోకి దిగుతాం

అడిగిన సీట్ల విషయంలో స్థానిక కాంగ్రెస్ నేతల నుంచి నాయకత్వానికి పెద్ద ఎత్తున ఒత్తిడి వస్తుండటంతో ఎలాంటి నిర్ణయం తీసుకుంటారన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. అయితే ఇదే విషయంపై సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ మాణిక్ రావు ఠాక్రే ఫోన్ చేసి పొత్తుల విషయమై చర్చించేందుకు పిలిచారని తమ్మినేని వెల్లడించారు. భద్రాచలం, మధిర, పాలేరు, ఇబ్రహీంపట్నం స్థానాలు కావాలని కోరినట్టు చెప్పుకొచ్చారు. అయితే భద్రాచలం వారి సిట్టింగ్ స్థానమని అది వదిలేయాలని కోరటంతో అంగీకరించినట్లు తెలిపారు. ఆ తర్వాత పాలేరు విషయంలోనూ రాజీ పడ్డామని తెలిపారు. దానికి బదులు వైరా ఇస్తామని చెప్పటంతో ఒప్పుకున్నామన్నారు. అంతా కుదిరాక.. రెండు రోజులుగా కాంగ్రెస్ నుంచి ఎలాంటి స్పందన లేదని చెప్పుకొచ్చారు. తాము ఫోన్ చేస్తే ఇప్పుడు వైరా కూడా కుదరదని హైదరాబాద్ సిటీలో ఏదో ఒక స్థానం ఇస్తామంటున్నారని చెప్పుకొచ్చారు. మిర్యాలగూడతో పాటు వైరా ఇస్తే ఇప్పటికైనా తాము పొత్తుకు సిద్ధమని తమ్మినేని చెప్పుకొచ్చారు. ఇంకా దిగిరావాలంటే తమ వల్ల కాదని తమ పార్టీని బలి ఇచ్చేందుకు సిద్ధంగా లేమంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కొందరు కాంగ్రెస్ నాయకులు తమ గురించి అవమానకరంగా కూడా మాట్లాడుతున్నారని ఇది మంచి పద్ధతి కాదని హితవు పలికారు. ఇప్పటికే కలిసి పోటీ చేద్దాం సత్తా ఏంటో చూపిద్దామనే చెప్తున్నామన్నారు. ఇంకో రోజు ఎదురుచూస్తామని కాంగ్రెస్ పార్టీ నుంచి ఎలాంటి స్పందన రాకపోతే ఒంటరిగానే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల బరిలోకి దిగుతామని తమ్మినేని హెచ్చరిక జారీ చేశారు. ఇక ఆలోచించుకోవాల్సింది కాంగ్రెస్ అధిష్ఠానమేనని స్పష్టం చేశారు తమ్మినేని.

# కామారెడ్డిపై కాంప్రమైజ్

వ్యక్తమవుతున్నాయి. మాస్టర్‌ప్లాన్‌ను పక్కాగా అమలు చేయడానికే కేసీఆర్ ఇక్కడి నుంచి బరిలో తిగుతున్నారని రైతులు భావించారు. దీంతో కేసీఆర్‌ను ఇక్కడ ఓడించాలని కామారెడ్డిమాస్టర్‌ప్లాన్ బాధిత రైతులు నిర్ణయించారు. ఈమేరకు ఇటీవల సమావేశమైన మూడు గ్రామాల రైతులు ఈమేరకు తీర్మానించారు. ప్రతీ గ్రామం నుంచి 15 చొప్పున నామినేషన్లు వేస్తామని ప్రకటించారు.

## కేసీఆర్ కే జలక్

ఇదిలా ఉండగా, గతంలో పసుపు బోర్డు విషయంలో కవితకు వ్యతిరేకంగా నామినేషన్లు వేసిన నిజామాబాద్ రైతులు ఆమె ఓటమికి పరోక్షంగా కారణమయ్యారు. ఈ పరిస్థితి మళ్లీ కామారెడ్డిలో పునరావృతం అవుతుందని బీఆర్ఎస్ వర్గాలు ఆందోళన చెందాయి. స్థానిక ఎమ్మెల్యే గంపా గోవర్ధన్‌తోపాటు, మున్సిపల్ చైర్మన్, ఇతర నేతలు ఇదే విషయాన్ని కేసీఆర్, కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లారు. రైతులను శాంతింపజేయకుంటే ఎన్నికల్లో ఇబ్బంది పడతామని చెప్పారు. మరోవైపు ఇక్కడి నుంచి టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి కూడా పోటీకి సై అంటున్నారు. ఈ నేపథ్యంలో పరిస్థితిని చక్కదిద్దేందుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రంగంలోకి దిగారు.

## రైతులతో కాంప్రమైజ్

కామారెడ్డిలో రాజకీయం క్లిష్టంగా మారుతుండడంతో కేటీఆర్ ఆ నియోజకవర్గంపై ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. ఈ నియోజకవర్గంలో బీఆర్ఎస్‌పై తీవ్ర వ్యతిరేకత రావడానికి ప్రధాన కారణాల్లో ఒకటి మాస్టర్ ప్లాన్ అని గుర్తించారు. కామారెడ్డి మాస్టర్ ప్లాన్ ముసాయిదాను గతంలో ఆమోదించారు. ఇది రైతుల్ని తీవ్రంగా నష్టపరిచేలా ఉండటంతో పెద్ద ఉద్యమం జరిగింది. ఇద్దరు ముగ్గురు రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఈ మాస్టర్ ప్లాన్ చాలా మంచిదని మార్చే ప్రసక్తే లేదని అప్పట్లో కేటీఆర్ కూడా ప్రకటించారు. కానీ ఉద్యమం తీవ్రం కావడంతో చివరికి రద్దు చేస్తామన్నారు. మున్సిపాలిటీలో తీర్మానం చేశారు కానీ మున్సిపల్ శాఖ నుంచి ఎలాంటి ఉత్తర్వులు విడుదల కాలేదు. దీంతో ఇటీవల రైతులు సమావేశమై నామినేషన్లు వేయాలని నిర్ణయించడంతో కేటీఆర్ ఉద్యమ జేఏసీ నేతలను సడెన్‌గాప్రగతి భవన్‌కు పిలిపించారు. కామారెడ్డిలో కేసీఆర్ ఓడిపోతే పరువు పోతుందని భావించిన కేటీఆర్ వారి ముందే అధికారులకు ఫోన్ చేసి మాస్టర్ ప్లాన్ రద్దు ఉత్తర్వులు విడుదల చేయాలని ఆదేశించారు. రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఉద్యమం సందర్భంగా పలువురు రైతులు, రైతు సంఘాల నాయకులపై కేసులు నమోదయ్యాయని వాటిని కూడా తీయించేస్తానని హామీ ఇచ్చారు. వారి ముందే పోలీసు ఉన్నతాధికారులకు ఫోన్ చేసి మాట్లాడారు. ఇవన్నీ రైతులకు సంతృప్తినిచ్చాయి. నాన్నకు ప్రేమతో కామారెడ్డిని కానుకగా ఇచ్చేందుకే కేసీఆర్ ఎన్నికల షెడ్యూల్ వచ్చినప్పటికీ అధికారులతో మాట్లాడి ఆదేశాలు ఇవ్వడం ఇప్పుడు చర్చనీయాంశమైంది.

# కేరళలో బాంబు పేలుడు

భారత్ ఆతిథ్యం ఇస్తుండటంతో ముంబైలో పోలీసులు హై అలర్ట్ ప్రకటించారు. కేంద్ర ఇంటెలిజెన్స్ వర్గాలతో అనుక్షణం టచ్‌లో ఉన్నట్లు ఢిల్లీ పోలీసుల ప్రత్యేక విభాగం వెల్లడించింది. ఏదైనా అనుమానిత సమాచారం అందితే తీవ్రంగా పరిగణిస్తున్నట్లు తెలిపింది. ప్రజలు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో మరింత భద్రతాపరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు ఢిల్లీ పోలీసులు ప్రకటన విడుదల చేశారు. కేరళ బాంబు పేలుడు ఘటనకు సంబంధించి సీఎం పినరయ్ విజయన్‌తో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా మాట్లాడారు. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టాలని ఎన్ఐఏ, ఎన్ఎస్‌జీ ఉన్నతాధికారులకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు. ఉగ్రవాద నిరోధక పరిశోధనలు, కార్యకలాపాల్లో నైపుణ్యం కలిగిన రెండు కేంద్ర ఏజెన్సీలకు చెందిన ప్రత్యేక బృందాలను సంఘటనా స్థలానికి పంపాలని అమిత్ షా సూచించారు. ఘటనా స్థలానికి ఎన్ఐఏతోపాటు ఇతర దర్యాప్తు సంస్థలు చేరుకున్నట్లు కేరళ మంత్రులు వీఎన్ వాసవన్, ఆంటోనీ రాజులు పేర్కొన్నారు.కేరళలోని కలమస్సేరి సమీపంలో ఉన్న ఓ కన్వెన్షన్ సెంటర్‌లో ఆదివారం ఉదయం 9.40 గంటలకు భారీ పేలుడు సంభవించింది. కొచ్చికి 10 కిలోమీటర్ల దూరంలో ఈ ఘటన జరిగింది. 3 రోజుల ప్రార్థనల్లో భాగంగా ఆదివారం చివరి రోజు కావడంతో దాదాపు 2 వేల మంది ప్రజలు ఆ ప్రార్థనలకు హాజరయ్యారు. ఈ పేలుడులో ఐఈడీ పదార్థాలను ఉపయోగించినట్లు కేరళ పోలీసులు ప్రాథమికంగా తేల్చారు. 'కలమస్సేరీలోని జమ్రా ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్‌లో ఉన్న ప్రత్యక్షసాక్షులు చెప్పిన వివరాల ప్రకారం రెండు పేలుళ్లు జరిగినట్లు అంచనా వేస్తున్నామని కేరళ డీజీపీ షేక్ దార్వేశ్ సాహెబ్ తెలిపారు.ఐఈడీ కారణంగానే భారీ పేలుడు సంభవించినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలిందని పేలుళ్లకు సంబంధించి అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ పేలుళ్లలో ఒకరు చనిపోగా 40 మంది తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. గాయపడిన వారిలో పది మంది 50 శాతానికిపైగా కాలిన గాయాలతో ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నట్లు కేరళ పోలీసులు వెల్లడించారు. సోషల్ మీడియాలో రెచ్చగొట్టే, విద్వేషపూరిత మెసేజ్‌లు వ్యాప్తి చేయొద్దని అలా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పేలుళ్ల ఘటనతో అప్రమత్తమైన కేరళ అధికారులు 14 జిల్లాల్లోని రైల్వే స్టేషన్లు, బస్టాండ్‌లలో భద్రతను కట్టుదిట్టం చేశారు.

# కళ్లు తెరిపిద్దాం.. నిజం గెలవాలి నిరసన

ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పిలుపుమేరకు తెలుగు రాష్ట్రాల్లోని చంద్రబాబు అభిమానులు, మద్దతుదారులు ఈ కార్యక్రమంలో ఆదివారం పాల్గొన్నారు. ఇందులో భాగంగా ఇవాళ 7 గంటల నుంచి ఐదు నిమిషాల పాటు జగన్ పాలనకు వ్యతిరేకంగా కళ్లకు గంతలు కట్టుకొని 'నిజం గెలవాలి' అని గట్టిగా నినాదాలు చేశారు. దీని వీడియో తీసి ట్విట్టర్, ఫేస్ బుక్, వాట్సప్, ఇంస్టాగ్రామ్ సహా ఇతర సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేశారు. విదేశాల్లోని తెలుగువారు సైతం భారత కాలమాను ప్రకారం ఆ సమయంలో నిరసన తెలిపారు. చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా చేసిన 'మోత మోగిద్దాం', 'కాంతితో క్రాంతి', 'న్యాయానికి సంకెళ్లు', 'మనం చేద్దాం జగనాసుర దహనం' కార్యక్రమాలకు ప్రజల నుంచి మంచి స్పందన వచ్చిందని టీడీపీ నేతలు తెలిపారు. మంగళగిరిలోని ఎన్టీఆర్ భవనం వద్ద టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, నక్క ఆనందబాబు, బోండా ఉమ తదితరులు కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు. చంద్రబాబునాయుడును అక్రమంగా అరెస్ట్ చేశారని ఆరోపిస్తూ.. ప్రతీ ఆదివారం వినూత్న నిరసనలకు తెలుగుదేశం పార్టీ పిలుపునిచ్చింది.

ప్రతీ ఆదివారం సాయత్రం ఏడు గంటలకు వినూత్న నిరసనలను టీడీపీ నేతలు ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నారు. ఆదివారం కూడా నిజం గెలవాలి... చంద్రబాబు గారికి వేసిన సంకెళ్లు బద్దలు కావాలని.. అది జరగాలంటే జగనాసురునికి కనువిప్పు కావాలని కొత్త కార్యక్రమానికి పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా ఈ రోజు రాత్రి 7 గంటలకు కళ్ళకు గంతలు కట్టుకొని వాకిళ్లు, బాల్కనీలు, వీధుల్లోకి వచ్చి చంద్రబాబుగారికి మద్దతుగా "నిజం గెలవాలి" గట్టిగా అరుద్దామని టీడీపీ పిలుపు ఇవ్వడంతో ఆదివారం రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని టీడీపీ చేపట్టింది.చంద్రబాబు అరెస్ట్ పై ప్రతి ఆదివారం సాయంత్రం నిర్వహిస్తున్న నిరసనలు వినూత్నంగా ఉండేలా చూసుకుంటున్నారు. చంద్రబాబు అరెస్టుపై మహిళలు, యువతలో నిరసన అధికంగా ఉందని, వీరు బయటకు రావడం వల్లే ఈ కార్యక్రమాలు అన్నీ సక్సెస్ అవుతున్నాయని టీపీ ంటున్నారు. ప్రతిపక్షంలోకి వచ్చిన నాటి నుంచి టీడీపీ అనేక సందర్భాల్లో అనేక ఆందోళన కార్యక్రమాలు నిర్వహించింది. వీటిలో పార్టీ నేతలు, స్థానికంగా చురుగ్గా ఉండే కార్యకర్తలే తరచూ పాల్గొంటున్నారు. కాని చంద్రబాబు అరెస్టు తర్వాత ఈ వాతావరణం మారిందని సామాన్యప్రజలు పాల్గొంటున్నారని టీడీపీ వర్గాలు చెబుతున్నాయి. సోషల్ మీడియాలో ఇచ్చే పిలుపుతో వేల మంది చంద్రబాబుకు సంఘీభావం తెలియచేస్తున్నారని అంటున్నారు. చంద్రబాబు అరెస్టు అయ్యి ఇప్పటికి 50 రోజులైనా టీడీపీ శ్రేణులు నిరసనల్లో విశ్రమించలేదు. రిలే నిరాహార దీక్షలు, కొవ్వొత్తుల ర్యాలీలు, నిరసన కార్యక్రమాలు అవిశ్రాంతంగా కొనసాగిస్తున్నారు.టీడీపీ పిలుపునిచ్చే కార్యక్రమాలన్నింటినీ సోషల్ మీడియాలో సీనియర్ నేతలందరూ ప్రచారం కల్పిస్తున్నారు. రాష్ట్ర నేతల పిలుపుమేరకు ఎక్కడకక్కడ తమ నిరసనను వ్యక్తం చేస్తూ చంద్రబాబుకు మద్దతుగా నిలుస్తున్నారు. ఇందులో భాగంగా టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సతీష్ సమేతంగా కళ్లకు గంతలు కట్టుకొని తమ నిరసనను వ్యక్తం చేశారు.

# అన్ని పార్టీల టార్గెట్ బీజేపీనే

కరీంనగర్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అన్ని పార్టీలు బీజేపీనే టార్గెట్ చేస్తున్నాయని అన్నారు. తమపై విమర్శల దాడి చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలు ఎప్పుడూ కలిసే ఉంటాయని, ఢిల్లీలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు మీడియా సమావేశం పెట్టడమే అందుకు నిదర్శనమని బండి సంజయ్ వివరించారు.

కాంగ్రెస్ భవిష్యత్తు కేసీఆర్ పై ఆధారపడి ఉందని, దాంతో కాంగ్రెస్ నేతల్లో ఆందోళన నెలకొందని ఎద్దేవా చేశారు. అసలు, డిపాజిట్లే రాని కాంగ్రెస్ పార్టీ ఏవిధంగా బీఆర్ఎస్ కు ప్రత్యామ్నాయం అవుతుందో చెప్పాలని ప్రశ్నించారు. బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలది రాజకీయ అక్రమ సంబంధం అని ఘాటు విమర్శలు చేశారు. ఇక, రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ ఓటింగ్ శాతం పెరుగుతోందని వెల్లడించారు. కరీంనగర్ లో మీడియాతో మాట్లాడుతూ బండి సంజయ్ ఈ వ్యాఖ్యలు చేశారు.

# మాది కాంగ్రెస్, మేము సిద్ధం,గెలుపు తథ్యం

అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయనకు కీలక పదవి ఇస్తామని అన్నారు.

## బీఆర్ఎస్ మోసం చేసింది

అంతకు ముందు సభలో మాట్లాడిన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ నేతలు ఇక్కడి ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. అబద్ధాలు చెప్పేవాళ్లను నమ్మవద్దని, మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణలో ప్రతి ఒక్కరిపై రూ.5 లక్షల అప్పు ఉందన్నారు. రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిన ఘనత కేసీఆర్ దే అన్నారు. సంస్థలను సైతం అమ్మేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని విమర్శించారు. ఇచ్చిన మాట, హామీలను నిలబెట్టుకునే ఏకైక పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. రాజకీయంగా నష్టం వస్తుందని తెలిసినా, ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీ అన్న విషయం మర్చిపోయి, బీఆర్ఎస్ నేతలు నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజలకు న్యాయం చేసింది కాంగ్రెస్, కానీ తెలంగాణను మోసం చేసింది బీఆర్ఎస్ అన్నారు. సోనియా లేకపోతే తెలంగాణ వచ్చేది కాదని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రకటన చేయగానే కేసీఆర్ సోనియా ఇంటికెళ్లి ఆమెను కలిశారని, కానీ మరుసటి రోజే ఆ విషయం మరిచిపోయారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పేదల కోసం ఆలోచిస్తుందని, భూ సంస్కరణలు తీసుకొచ్చింది, బ్యాంకులను జాతీయం చేశామని గుర్తు చేశారు. కర్ణాటకలో ఇచ్చిన హామీలను నెరవేర్చుతున్నాం. ఇప్పుడు తెలంగాణకు 6 గ్యారంటీలు ఇచ్చాం. అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి హామీని నెరవేరుస్తామని స్పష్టం చేశారు. జగ్గారెడ్డి లాంటి నేతల్ని గెలిపించాలని ఖర్గే రాష్ట్ర ప్రజలను కోరారు.

# డీకే పాంచ్ పర్ కేసీఆర్ పంచ్

ఈ 24 గంటల కరెంటు అవసరం లేదని కాంగ్రెస్ నేతలు వద్దంటున్నారని కేవలం 3 గంటల కరెంటు చాలని టీపీసీసీ అధ్యక్షుడే చెప్తున్నాడని పేర్కొన్నారు. అయితే కర్ణాటక నుంచి అక్కడి డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ ప్రచారానికి వచ్చాడని పరిగిలో మాట్లాడుతూ తమ రాష్ట్రంలో రైతులు 5 గంటల కరెంటు ఇస్తున్నామని గొప్పలు చెప్తున్నాడని తెలిపారు. అక్కడ 5 గంటల కరెంట్ ఇస్తే ఇక్కడ 24 గంటల కరెంట్ ఇస్తున్నామంటూ కౌంటర్ ఇచ్చారు కేసీఆర్. 24 గంటల కరెంటు ఇస్తున్న రాష్ట్రానికి వచ్చి 5 గంటల కరెంటు ఇస్తున్నామంటూ గొప్పలు పోవటమేంటీ అంటూ తనదైన శైలిలో చెప్పటంతో సభ మొత్తం ఒక్కసారిగా గొల్లున నవ్వింది.

## బీసీల చైతన్యం చూపించాలి

బీసీల చైతన్యం చూపించాల్సిన బాధ్యత కోదాడ ప్రజలపై ఉంది. బీఆర్ఎస్ అభ్యర్థి మల్లయ్య యాదవ్ ను గెలిపించాల్సిన బాధ్యత బీసీలపై ఉంది. గతంలో కోదాడ నుంచి హాలియా వరకూ పాదయాత్ర చేశాను. ఆ సమయంలో కాలువలకు నీళ్లు రాక ఇబ్బంది పడేవారు. కాళేశ్వరం నీళు రాలేదని భట్టి చెబుతున్నారు. కోదాడకు మూడేళ్లుగా కాళేశ్వరం నీళ్లు వస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మొద్దు. రైతు బంధు వృథా అని ఆ పార్టీ నేత ఉత్తమ్ అంటున్నారు. వారు అధికారంలోకి వస్తే ధరణి తీసేస్తామంటున్నారు. అది తీసేస్తే రైతు బంధు, రైతు బీమా ఎలా వస్తాయి.? బీఆర్ఎస్ ను మళ్లీ గెలిపిస్తే రైతు బంధు రూ.16 వేలకు పెంచుతాం. కోదాడలో రూ.10 కోట్లతో బీసీ భవన్ నిర్మిస్తాం.' అని కేసీఆర్ తెలిపారు.

## కాంగ్రెస్ నేతలకు సిగ్గుండదా?

అబద్ధాలు మాట్లాడే కాంగ్రెస్ నేతలకు సిగ్గుండదా.? అంటూ కేసీఆర్ ప్రశ్నించారు. ఇక్కడకు కాళేశ్వరం నీళ్లు రాలేదని భట్టి అన్నాడని, మరి ఇవాళ మునగాల, నడిగూడెం, మోతె మండలాలకు నీళ్లు వచ్చాయా లేదా అనేది ప్రజలు చెప్పాలని అన్నారు. శ్రీరాం సాగర్ ప్రాజెక్టును అనుసంధానించే బాధ్యత తనదేనని కేసీఆర్ స్పష్టం చేశారు. వ్యవసాయానికి 3 గంటల కరెంట్ చాలు అని కాంగ్రెస్ అంటోందని, తాము మాత్రం రైతులకు 24 గంటల కరెంట్ ఇస్తున్నామని గుర్తు చేశారు. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు కాంగ్రెస్ నేతలు ప్రాజెక్టులు ఆపారని, గతంలో అధికారంలో ఉన్నప్పుడు తెలంగాణకు ఏం చేశారో అంతా తెలుసని అన్నారు. కాంగ్రెస్ హయాంలో, తమ హయాంలో అభివృద్ధిని పోల్చుకోవాలని సూచించారు. ఓటు మన భవిష్యత్తుకు అస్త్రమని, ప్రజాస్వామ్యంలో ఓటుకు మించిన శక్తి లేదని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలు విజ్ఞతతో వ్యవహరించాలని, మళ్లీ బీఆర్ఎస్ ను గెలిపించాలని పిలుపునిచ్చారు.

## తుంగతుర్తి పోరాటాల గడ్డ

కోదాడ సభ అనంతరం తుంగతుర్తి ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ మాట్లాడారు. గతంలో ఎన్ని పోరాటాలు చేసినా, ఏ ప్రభుత్వమూ కనికరం చూపలేదని, దీంతో కరువు ఛాయలతో పంటలు లేక ప్రజలు వలస వెళ్లే దుస్థితి ఏర్పడిందన్నారు. తుంగతుర్తి పోరాటాల గడ్డ అని, దీన్ని చూస్తుంటే తనకు సంతృప్తిగా ఉందని అన్నారు. ప్రస్తుతం గోదావరి నీటితో ఈ ప్రాంతం కళకళలాడుతుందన్నారు. తెలంగాణను మించేలా పెద్ద పెద్ద రాష్ట్రాలున్నాయని, అయితే అన్నింటినీ తలదన్నేలా రాష్ట్రంలో అభివృద్ధి జరిగిందని తెలిపారు. తలసరి ఆదాయంలో దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్ స్థానంలో ఉందని గుర్తు చేశారు. భవిష్యత్తులోనూ బ్రహ్మాండమైన అభివృద్ధి జరుగుతుందని, అన్ని వర్గాల ప్రజల్లోనూ ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

# బిజెపి పార్టీ బీసీ అభ్యర్థిని ముఖ్యమంత్రిగా చేస్తామనడం హర్షణీయం : ఓయూ జేఏసీ నాయకులు, బిజెపి రాష్ట్ర యువ నాయకులు రాజు నేత



**తార్నాక(ప్రశ్న న్యూస్)** సూర్యాపేటలో జరిగిన భారతీయ జనతా పార్టీ జన గర్జన సభలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా మాట్లాడుతూ వచ్చే ఎన్నికల తర్వాత బిజెపి ప్రభుత్వం అత్యధిక మెజార్టీ సీట్లు సాధించిన తర్వాత బీసీ అభ్యర్థిని ముఖ్యమంత్రిగా చేస్తామని తెలపడం పట్ల ఓయూ జేఏసీ నాయకులు, బిజెపి రాష్ట్ర యువ నాయకులు ఎనుగంటి రాజు నేత హర్షం వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ 75 సంవత్సరాల స్వతంత్ర భారత చరిత్రలో తెలుగు రాష్ట్రాలలో ఏనాడు ఒక బీసీ సామాజిక వర్గానికి సంబంధించిన వ్యక్తి ముఖ్యమంత్రి కాలేదన్నారు. భారతీయ జనతా పార్టీ వచ్చే ఎన్నికల్లో గెలిచిన తర్వాత కచ్చితంగా బీసీ అభ్యర్థిని ముఖ్యమంత్రిగా చేస్తామని ప్రకటించడం యావత్ బీసీ సామాజిక వర్గానికి మరియు 136 కులాల ప్రజలకు చాలా హర్షించే విషయం అని తెలిపారు. బీసీల ఆత్మగౌరవానికి వారి సమస్యల పరిష్కారానికి భారతీయ జనతా పార్టీ కట్టుబడి ఉంటుందని, మోడీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో ఈసారి భాజపా సర్కార్ ఏర్పాటు కానుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గత 60 సంవత్సరాల నుంచి బీసీలను తమ అవసరాల కోసం వాడుకొని వదిలేసిన పార్టీలు, ఏనాడు ముఖ్యమంత్రి పదవిని కట్టబెట్టే ప్రయత్నం చేయలేదు అందుకే బీసీ సామాజిక వర్గం ఆర్థికంగా రాజకీయంగా విద్యాపరంగా వెనుకబడిందని తెలిపారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పినట్టు రాజ్యాధికారం సాధిస్తేనే ఆ వర్గం అభ్యున్నతి ఉంటుందని, లేకపోతే ఎప్పటికీ అభివృద్ధి సాధించలేము అని తెలిపిన సందర్భాన్ని తెలంగాణ రాష్ట్రంలోని బీసీ సమాజం ఆలోచించాలని గుర్తు చేశారు. అందుకే వెనుకబడిన కులాల వారు ముఖ్యమంత్రి కానివ్వకుండా ఇన్ని సంవత్సరాల పాటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా రెడ్డిల్లు 13 సార్లు, కమ్మలు ఐదుసార్లు, బ్రాహ్మణులు మూడుసార్లు, వెలమ సామాజిక వర్గం వారు రెండుసార్లు ముఖ్యమంత్రిగా ఉన్నారు, కానీ బీసీ ఒక్కరంటే ఒక్కరు కూడా ముఖ్యమంత్రి కాలేదు. బీసీల పట్ల జరుగుతున్న మోసాలు, కుట్రలు, దగాలు కారణంగానే వెనకబడ్డామని తెలిపారు కాబట్టి రాష్ట్రంలోని 52 శాతానికి పైగా ఉన్న బీసీలు ఈసారి వచ్చే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించి బీసీని ముఖ్యమంత్రి చేయటంలో సహకరించాలని రాష్ట్ర ప్రజలకు పిలుపునిచ్చారు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర ఎన్నికలకు సంబంధించి ప్రకటించిన అభ్యర్థుల జాబితాను పరిశీలిస్తే కాంగ్రెస్ పార్టీ 100 సీట్లలో కేవలం బీసీలకు 20 సీట్లు ఇచ్చిందని, టిఆర్ఎస్ పార్టీ ప్రకటించిన 115 సీట్లలో కేవలం 23 బీసీలకు ఇచ్చిందని, అదే భారతీయ జనతా పార్టీ మాత్రం ప్రకటించిన 52 మంది అభ్యర్థుల జాబితాలో 19 మంది బీసీలకు అవకాశం కల్పించిందని తెలిపారు. మొత్తం 119 స్థానాలకు రిజర్వ్ స్థానాలైనా ఎస్సీ, ఎస్టీలకు 31 స్థానాలు పోను మిగిలిన 88లో దాదాపు 40 స్థానాలకు పైగా బీసీలకు బిజెపి పార్టీ టికెట్లు ఇస్తుందని తెలిపారు. ఇన్ని సంవత్సరాల పాటు బీసీలను అణగదొక్కాలని ప్రయత్నం చేసిన టిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు కనువిప్పు కలిగేలా భారతీయ జనతా పార్టీ రాజకీయంగా బీసీల అభివృద్ధిని కోరుతుందని అందుకే టికెట్ల కేటాయింపుల్లో తగు రీతిలో అవకాశాలు కల్పిస్తుందని తెలిపారు.వచ్చే ఎన్నికల్లో బీసీ ముఖ్యమంత్రి బిజెపి నినాదం గురించి మేధావులు, విద్యార్థులు, నిరుద్యోగులు, రైతులు, ఉద్యోగ సంఘాలు, కుల సంఘాలు అందరూ గ్రామీణ ప్రాంతాలలో సభలు, సమావేశాలు, నిర్వహించి చర్చోప చర్చలు జరగాలని తెలిపారు. ఇప్పుడు బీసీ అన్యాయానికి ఓటుతో సమాధానం చెప్పాలని కోరారు.



# దేవర సినిమాలో మంచు లక్ష్మీ..

ఎన్టీఆర్-కొరటాల శివ కలయికలో తెరకెక్కుతున్న దేవర సినిమాపై ప్రేక్షకుల్లో మాములు అంచనాల్లేవు. దానికి తోడు మరో వైపు పలు లీకుల ప్రవాహంతో సినిమాపై అంతకంతకూ హైప్ పెరుగుతూనే ఉంది. ఇండియన్ సినీ చరిత్రలో ఇప్పటివరకు మనం చూడని యాక్షన్ సీన్లను దేవర టీమ్ డిజైన్ చేస్తుందట. తారక్ సైతం వాటికోసం ప్రత్యేకించి శిక్షణ కూడా తీసుకుంటున్నాడట. ఇక అండర్ వాటర్ సీన్ అయితే మరో అద్భుతమట. సిల్వర్ స్క్రీన్‌పై ఆ సన్నివేశం చూసినప్పుడు సీట్లలో ఒక్కరు కూడా కూర్చోరట. ఇలాంటి లీకులు నందమూరి అభిమానుల్లోనే కాదు సగటు ఆడియెన్స్‌లో సైతం అంతులేని అంచనాలు నెలకొల్పుతున్నాయి.ప్రస్తుతం ఎడతెరపు లేకుండా ఈ సినిమా షూటింగ్‌ను కొనసాగిస్తున్నారట. బ్యాక్ టు బ్యాక్ షెడ్యూలను పక్కాగా ప్లాన్ చేసుకుంటూ అదే స్పీడ్‌తో ముందుకు కదులుతున్నారు. ఇక ఇదిలా ఉంటే ఈ సినిమాకు సంబంధించిన ఓ క్రేజీ అప్‌డేట్ సోషల్ మీడియాను ఊపేస్తుంది. ఈ సినిమాలో మంచు లక్ష్మీ ఓ కీలక రోల్ చేయబోతున్నట్లు ఇన్‌సైడ్ టాక్. దేవరలో ఎన్టీఆర్‌కు ఒక అక్క ఉంటుందట. ఆ పాత్రే సినిమాను నడిపిస్తుందట. ఇక అదే రోల్ మంచు లక్ష్మి దగ్గరికి వెళ్లిందట. తను కూడా ఆ రోల్‌పై సుముఖంగానే ఉన్నట్లు తెలుస్తుంది. ఒకవేళ అదే గనుక నిజమైతే మంచు లక్ష్మి క్రేజ్ పాన్ ఇండియా లెవల్‌కు వెళ్లడం ఖాయం.సముద్రం నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో తారక్‌కు జోడీగా జాన్వీకపూర్ నటిస్తుంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ గోవాలో జరుగుతుంది. సైఫ్ అలీఖాన్ ప్రతినాయకుడిగా కనిపించబోతున్న ఈ సినిమాను యువ సుధ ఆర్ట్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్‌లు సంయుక్తంగా నిర్మిస్తున్నాడు. వచ్చే ఏడాది ఏప్రిల్ 5న పాన్ ఇండియా లెవల్లో గ్రాండ్‌గా ఈ సినిమాను రిలీజ్ చేయబోతున్నారు. ఇక ఆచార్యతో కోలుకోలేని దెబ్బతిన్న కొరటాల శివ దేవరతో ఎలాగైనా గ్రాండ్ కంబ్యాక్ ఇవ్వాలని కసితో ఉన్నాడు.

## సత్యం రాజేశ్ మా ఊరి పొలిమేర 2

# నయా అప్‌డేట్ లుక్ వైరల్



సత్యం రాజేశ్ కామాక్షి భాస్కర్ల, బాలాదిత్య లీడ్ రోల్స్‌లో నటిస్తోన్న చిత్రం మా ఊరి పొలిమేర 2 డాక్టర్ అనిల్ విశ్వనాథ్ డైరెక్షన్‌లో హారర్ థ్రిల్లర్ జోనర్‌లో తెరకెక్కిన పొలిమేర పార్టు 1కు కొనసాగింపుగా వస్తోంది. ఈ సినిమా పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో నవంబర్ 3న గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ఇప్పటికే ప్రకటించారు మేకర్స్. విడుదల తేదీ దగ్గర పడుతున్న నేపథ్యంలో ప్రమోషనల్ ఈవెంట్స్‌తో బిజీగా ఉంది సత్యం రాజేశ్ టీం.తాజాగా ప్రీ రిలీజ్ ఈవెంట్ అప్‌డేట్ బయటకు వచ్చింది. హైదరాబాద్‌లోని దసపల్లా హొటల్‌లో రేపు సాయంత్రం 06:30 గంటలకు ఈవెంట్‌ను నిర్వహించనున్నట్టు తెలియజేశారు మేకర్స్. ఈ విషయాన్ని తెలియజేస్తూ.. రిలీజ్ చేసిన నయా లుక్ నెట్టింట వైరల్ అవుతోంది. మా ఊరి పొలిమేర 2లో గెటప్ శీను, రాకేందు మౌళి, సాహిత్య దాసరి, రవివర్మ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. కాగా రీసెంట్‌గా విడుదల చేసిన లాంఛ్ ట్రైలర్‌కు అద్భుతమైన స్పందన రావడంతో.. సినిమాపై హైప్ క్రియేట్ చేస్తోంది. డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో ఇండియాలోనే ఎక్కువగా వీక్షించిన రెండో ట్రైలర్‌గా మా ఊరి పొలిమేర 2 అరుదైన రికార్డు సొంతం చేసుకుంది. పల్లెటూరి నేపథ్యంలో చేతబడి (బ్లాక్ మ్యాజిక్) చుట్టూ తిరిగే కథాంశంతో సినిమా డబుల్ థ్రిల్ అందించబోతున్నట్టు టీజర్, ట్రైలర్ క్లారిటీ ఇచ్చేస్తున్నాయి. సమాజంలో జరిగే కొన్ని వాస్తవ సంఘటనల ఆధారంగా తెరకెక్కించిన ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాత బన్నీ వాస్ సౌజన్యంతో శ్రీకృష్ణ క్రియేషన్స్ బ్యానర్‌పై గౌరీ కృష్ణ నిర్మిస్తున్నారు. సీక్వెల్ పార్టును పాడేరు, కేరళ, ఉత్తరాఖండ్‌లో షూటింగ్ చేశారని ఇన్‌సైడ్ టాక్.

## నిత్యామీనన్‌కు కాబోయే

# వరుడు అలా ఉండాలట..!



పుష్కర కాలం క్రితం వచ్చిన 'అలా మొదలైంది' సినిమాతో తెలుగు చిత్రసీమలోకి అడుగపెట్టింది ఈ మలయాళ బ్యూటీ. తొలి సినిమాతోనే తిరుగులేని పాపులారిటీ తెచ్చుకుంది. ఆ తర్వాత 'ఇష్క్', 'గుండెజారి గల్లంతయ్యిందే', 'మళ్లీ మళ్లీ ఇది రాని రోజు' ఇలా బ్యాక్ టు బ్యాక్ హిట్లతో అనతికాలంలోనే అగ్ర కథానాయికగా పేరు సంపాదించుకుంది. ఆ మధ్య కాస్త డల్ అయినట్లు కనిపించినా.. 'భీమ్లానాయక్', 'తిరు' సినిమాలతో మళ్లీ తిరిగి హిట్ ట్రాక్‌లోకి వచ్చేసింది. ఇటీవలే వచ్చిన కుమారి శ్రీమతితో ఓటీటీలోనూ అదరగొట్టింది. ఇదిలా ఉంటే తాజాగా ఈ బ్యూటీ తన పెళ్లి గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది.పెళ్లి విషయంలో తనకు స్థిరమైన అభిప్రాయాలు ఉన్నాయని, పెళ్లి అనేది సోషల్ అండ్ ఫైనాన్షియల్ సెక్యూరిటీతో ముడిపడి ఉన్న సెటప్ అని చెప్పింది. తనకు అలాంటి సెక్యూరిటీ అవసరం లేదని, ఎవరైనా దానికి మించి ఆలోచించేవాడు దొరికితే తప్పకుండా వివాహం చేసుకుంటానని స్పష్టం చేసింది. ఇక ఇటీవలే ఈ బ్యూటీ నటించిన కుమారి శ్రీమతి వెబ్ సిరీస్ రిలీజై మంచి ఆధరణ దక్కించుకుంది. ప్రైమ్‌లో రిలీజైన ఈ వెబ్ సిరీస్ ఫ్యామిలీ ఆడియెన్స్‌ను విపరీతంగా ఆకట్టుకుంది. ఇక వెబ్ సిరీస్‌కు వచ్చిన రెస్పాన్స్ చూసి నిత్యా మాస్టర్ పీస్ అనే మరో వెబ్ సిరీస్ చేసింది. త్వరలోనే ఈ వెబ్ సిరీస్ స్ట్రీమింగ్ కానుంది. దీనితో పాటుగా ప్రస్తుతం నిత్యా లైనప్‌లో రెండు సినిమాలున్నాయి.

## హైదరాబాద్‌లో ఉన్నామా? అమెరికాలో ఉన్నామా?

# అభివృద్ధికి ఫిదా అయిన అనుపమ

ఎనిమిదేండ్ల క్రితం హైదరాబాద్‌కు మొదటిసారి వచ్చానని, అప్పటికీ ఇప్పటికీ హైదరాబాద్ అద్భుతంగా అభివృద్ధి చెందిందని అంటున్నారు నటి అనుపమా పరమేశ్వరన్. తాజాగా ఆమె హైదరాబాద్ గురించి తన అనుభవాలను పంచుకున్నారు. ఎనిమిదేండ్ల క్రితం హైదరాబాద్‌కు మొదటిసారి వచ్చానని, అప్పటికీ ఇప్పటికీ హైదరాబాద్ అద్భుతంగా అభివృద్ధి చెందిందని అంటున్నారు నటి అనుపమా పరమేశ్వరన్. తాజాగా ఆమె హైదరాబాద్ గురించి తన అనుభవాలను పంచుకున్నారు. కేరళలోని ఇరింజల్‌కూడ మా ఊరు. అక్కడే చదువుకున్నాను. తెలుగు సినిమాల్లో అవకాశాలు రావడంతో 2015లో హైదరాబాద్ వచ్చాను. ఎనిమిదేళ్లుగా ఇక్కడే ఉంటున్నాను. హైదరాబాద్ నా సెకండ్ హోమ్ టౌన్ అయిపోయింది. హైదరాబాద్ చాలా స్పెషల్.చాలామంది హైదరాబాద్‌ను మినీ ఇండియా అంటుంటారు. నన్నడిగితే నేను పుష్పకవిమానం అంటాను. ఎందుకంటే పుష్పకవిమానంలో ఎంతమంది ఎక్కినా ఇంకొకరికి చోటుంటుంది. హైదరాబాద్ కూడా అంతే. ఎంతమందికైనా షెల్టర్ ఇస్తుంది. ఇక్కడి వాతావరణం సూపర్. ముఖ్యంగా మా సినిమావాళ్లకు. హాయిగా షూటింగులు చేసుకోవచ్చు. గతంలో ట్రాఫిక్ సమస్య ఉండేది. గవర్నమెంట్ చాలా ఫ్లైఓవర్లు కట్టేసింది. ఇప్పుడు ట్రాఫిక్ సమస్య తగ్గింది.చాలా ఉంది. ఏడాదికేడాది మారుతూనే ఉంది. కొన్ని కొన్ని ప్రాంతాలు చూస్తుంటే హైదరాబాద్‌లో ఉన్నామా? అమెరికాలో ఉన్నామా అనిపిస్తున్నది. నగరం అద్భుతంగా అభివృద్ధి చెందింది. నిజంగా ఇంత వేగంగా అభివృద్ధి చెందుతున్న సిటీ ఇదే.



# నాకంటూ కొన్ని కలలు ఉన్నాయి..

## పెండ్లిపై బాలీవుడ్ బ్యూటీ దిశా పటానీ



'లోఫర్'లో కనిపించిన ఆ సూపర్ సుందరాంగిని తెలుగు ప్రేక్షకులు ఇంకా మరిచిపోలేదు. ఆ కళ్లకు కనికట్టు తెలుసు. ఆ చూపులకు ఇంద్రజాలం వచ్చు. కాబట్టే, బాలీవుడ్ ఆ బంగారు బొమ్మను ఎగరేసుకుపోయింది. అయితేనేం, తను నాగ్ అశ్విన్ 'ప్రాజెక్ట్ కే'లో ప్రభాస్ పక్కన అవకాశం దక్కించుకుంది. అన్నీ కుదిరిదే.. వచ్చే సంక్రాంతికి దిశా పతానీని తెలుగు తెరపై చూడబోతున్నాం. ఈ మధ్య ఓ ఇంటర్వ్యూలో దిశ చాలా విషయాలే చెప్పింది.. మా ఇంట్లో మిలిటరీ డిసిప్లిన్ ఉండేది. ఆ క్రమశిక్షణ ముంబైకి వచ్చాక చాలా పనికొచ్చింది. ఒక్కసారిగా గడపదాటేసి బయటి ప్రపంచంలో అడుగుపెట్టగానే.. బోలెడంత స్వేచ్ఛ లభించిన అనుభూతి. చుట్టూ ఖరీదైన స్నేహితులు, పబ్‌లు, పార్టీలు. కానీ, ఇవేవీ నన్ను ఆకట్టుకోలేదు. చాలా క్రమశిక్షణగా బతికాను. పక్కా ప్రొఫెషనల్‌గా వ్యవహరించాను.మా నాన్న పోలీస్ ఆఫీసర్. చదువుల్లోనే కాదు..ఆట పాటల్లో కూడా అమ్మాయిలు ముందుండాలని నాన్న కోరిక. దీంతో తనకు తెలిసిన విద్యలన్నీ మాకు బోధించారు. కారు రిపేరు చేయడమూ నేర్పించారు. ఎక్కడైనా బండి ఆగిపోతే.. నేనే రంగంలో దిగుతాను. ఈ విషయంలో నాన్నకు థ్యాంక్స్ చెప్పాలి.'ప్రపంచంలో అత్యంత అందమైన వ్యక్తి ఎవరు?' అని అడిగితే మా అమ్మే అంటాను. అంత అందగత్తె! తన మనసు కూడా అంతే అందమైంది. సినిమాల్లో నటించాలనే తన కోరిక తీరనేలేదు. జీవితానికి ఓ లక్ష్యం ఉండాలనినాతో చెప్పేది. దీంతో సైంటిస్ట్ కావాలని నిర్ణయించుకున్నా.లక్నోలో కాలేజీ జీవితం నా ఆలోచనల్ని మార్చేసింది. ఓ స్నేహితురాలు నాకు తెలియకుండానే అందాల పోటీలకు నా పేరు ఇచ్చింది. బలవంతంగా నాతో క్యాట్‌వాక్ చేయించింది. అందాల కిరీటం రావడం, మాడలింగ్ అవకాశాలు వెల్లువెత్తడం.. అంతే, రాత్రికి రాత్రి నా ప్రపంచం మారిపోయింది. కెమెరా ముందు నిలబడగానే నా బిడియాన్ని వదిలేస్తాను. తెలుగు చిత్రం 'లోఫర్'తో నా కెరీర్ మొదలైంది. 'కుంగ్ ఫూ యోగా'లో జాకీ చాన్‌తో కలిసి నటించడం మరువలేని అనుభవం.చిన్నప్పుడు నేను చాలా సిగ్గరిని. ఆ బిడియం వల్ల కావచ్చు. బడికి వెళ్లడానికి కూడా ఇబ్బంది పడేదాన్ని. క్లాస్‌లో స్నేహితులే ఉండేవారు కాదు. బక్కపలచగా, బలహీనంగా ఉన్న పిలకజుట్టు పిల్లతో ఎవరు మాత్రం స్నేహం చేస్తారు చెప్పండి? మా చెల్లికి మాత్రం సెలెబ్రిటీ స్టేటస్ ఉండేది. లంచ్ తనతో కలిసి చేసేదాన్ని. ఫలితాల గురించి నేను పట్టించుకోను. జయాపజయాలు నన్ను ప్రభావితం చేయలేవు. గతంతో, భవిష్యత్తుతో సంబంధమే లేనట్టు వ్యవహరిస్తాను. ఈ క్షణంలో జీవిస్తాను. ఈ నిమిషాన్ని ఆస్వాదిస్తాను. ఏదైనా సినిమా చేస్తున్నప్పుడు ఆ పాత్రలో లీనమైపోతాను.

దర్శకుడు, హీరో, కొరియోగ్రాఫర్.. ప్రతి ఒక్కరి నుంచీ ఎంతకొంత నేర్చుకుంటాను. సినిమా సక్సెస్‌తో లభించే ఆనందం కంటే, ఆ అనుభూతే విలువైంది నాకు. 'జీవితం చాలా చిన్నది. నీకు నువ్వు నిజాయతీగా లేకపోతే చాలా కోల్పోతావు' అనేదే నా జీవన విధానం . పెళ్లి అంటారా.. జరగాల్సిన సమయంలో తప్పక జరిగిపోతుంది. ప్రస్తుతానికి ఆ ఆలోచనల్లేవు. పెళ్లి తర్వాత నటిస్తారా? అని కూడా అడుగుతారుగా మీరు. అడగండి. నా దగ్గర జవాబు సిద్ధంగా ఉంది. ఒకరి భార్య కావడం అనేది నా జీవితంలో సగ భాగమే. నాకంటూ కలలు ఉన్నాయి. సాధించాల్సిన లక్ష్యాలున్నాయి. అవన్నీ నా జీవితంలో మిగతా సగం.

# జెట్ స్పీడ్‌లో లూసీఫర్-2 షూటింగ్..



మలయాళీ సూపర్ స్టార్ మోహన్ లాల్ మంజు వారియర్ , వివేక్ ఒబెరాయ్ టోవినో థామస్ ప్రధాన పాత్రల్లో వచ్చిన చిత్రం లుసిఫర్ . ఈ సినిమాకు మలయాళీ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ దర్శకత్వం వహించాడు. పొలిటికల్ డ్రామాగా తెరకెక్కిన ఈ చిత్రం 2019 కేరళలో బిగ్గెస్టు బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. ఇక ఇదే సినిమాను మెగాస్టార్ చిరంజీవి గాడ్ ఫాదర్ పేరుతో తెలుగులో రీమేక్ చేశాడు. ఈ చిత్రానికి తని ఓరువన్ ఫేమ్ మోహన్ రాజా దర్శకత్వం వహించాడు. ఇక్కడ కూడా ఈ సినిమా మంచి విజయాన్ని నమోదు చేసుకుంది. కాగా ఈ చిత్రం నుంచి సీక్వెల్ వస్తున్నట్లు మేకర్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. లుసిఫర్ 2 ఎంపురాన్ అనే టైటిల్‌తో ఈ సినిమా రానుండగా.. ఈ మూవీ నుంచి ఓ సాలిడ్ అప్‌డేట్ వచ్చింది. తాజాగా ఈ సినిమా ఫస్ట్ షెడ్యూల్ షూటింగ్‌ను కంప్లీట్ చేసుకుంది. ఇదే విషయాన్ని దర్శకుడు, నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ వెల్లడించాడు.దేశ రాజధాని ఢిల్లీలో ఈ సినిమా ఫస్ట్ షెడ్యూల్ పూర్తయింది. ఇక ఈ సీక్వెల్ పార్ట్‌లో పొలిటికల్ ఫీవర్‌ను మరింత చూపించబోతున్నట్లు ఇన్‌సైడ్ టాక్. పృథ్వీరాజ్ సుకుమారన్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాకు మురళి గోపి స్టోరీ అందిస్తున్నాడు. కాగా ఇందులో సూపర్ స్టార్ మోహన్ లాల్ మరింత స్టైలిష్?గా కనిపించనున్నట్లు టాక్. వీలైనంత త్వరగా షూటింగ్ పూర్తి చేసి వచ్చే ఏడాది ప్రథమార్థంలో ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

# మైనంపల్లి, మర్రిల పోటాపోటీ

**- బిఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి కి గడ్డు కాలమైనా.?**
**- ఏ పార్టీలో ఉన్న మైనంపల్లి ని ప్రజలు గెలిపించేనా.? - మైనంపల్లి హనుమంతరావు గెలుపు అంత సులభం కాదేమో.?**



**మల్కాజిగిరి (ప్రశ్న న్యూస్)** రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మల్కాజిగిరి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మైనంపల్లి హనుమంతరావు అధిష్టానం ప్రకటించగా, బీఆర్ఎస్ పార్టీ నుంచి మర్రి రాజశేఖర్ రెడ్డిని బరిలో ఉన్నారు. బిజెపి పార్టీ అభ్యర్థిగా రామచంద్ర రావు పేరు వినిపిస్తున్న అధిష్టానం అధికారికంగా ప్రకటించలేదు. మైనంపల్లి హనుమంతరావు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరాక మల్కాజిగిరి నియోజకవర్గం రాజకీయ సమీకరణాలు మారిపోయినాయి. మల్కాజిగిరి నియోజకవర్గం ప్రజలకు సుపరిచితుడు మైనంపల్లి హనుమంతరావు ఏ పార్టీలో ఉన్న తనకంటూ బలాన్ని బలగాన్ని సమకూర్చుకుని ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా సమస్యలు తెలుసుకుని సమస్యలను పరిష్కరించడంలో ముందుండే నాయకుడిగా పేరు ప్రతిష్టలు ఉన్న నేతగా మల్కాజిగిరి నియోజకవర్గం అంటే మైనంపల్లి హనుమంతరావు అడ్డా అన్నట్లు పేరు సంపాదించుకున్న మైనంపల్లి కి రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా మర్రి రాజశేఖర్ రెడ్డి తో పోటీ చాలా సులువుగా మారిపోయింది. మల్కాజిగిరి నియోజకవర్గ ప్రజలతో ఎలాంటి సత్సంబంధాలు లేని మర్రి రాజశేఖర్ రెడ్డి మల్కాజిగిరి నియోజకవర్గం లో మైనంపల్లి హనుమంతరావు పై గెలవాలన్న తపనతో డబ్బు బలం ఉన్న నేతగా రాజశేఖర్ రెడ్డిని ఎన్నికల్లో పోటీ చేయించాలన్న ఆలోచనతో ఎలాగైనా నియోజకవర్గంలో మైనంపల్లి హనుమంతరావుని ఓడించాలన్న కసితో బీఆర్ఎస్ అధిష్టానం మల్కాజిగిరి నియోజకవర్గానికి ప్రజలకు సంబంధం లేని ఓ బడా వ్యాపారవేత్తను అధిష్టానం అభ్యర్థిగా ప్రకటించింది. ప్రజా సమస్యలు ఏమాత్రము తెలియని వ్యక్తికి ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలబెట్టారంటే మామ చాటు అల్లునిగా డబ్బు ఉన్న వ్యక్తిగానే అధిష్టానం అతని ఇక్కడ నిలబెట్టిందని ప్రజాసమస్యలు తెలుసుకొని ప్రజా సమస్యలను తీర్చే వ్యక్తిని ఇక్కడ నిలబెట్టలేదని మైనంపల్లిని ఓడించాలన్న కుతంత్రంతో మర్రి రాజశేఖర్ రెడ్డి కి బీఆర్ఎస్ అధిష్టానం ఇక్కడ నిలబెట్టింది కానీ మల్కాజిగిరి నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తూ సమస్యలను పరిష్కరిస్తూ ముందుండే నాయకుడు మైనంపల్లి హనుమంతరావు అని పార్టీలకతీతంగా హనుమంతరావు ఏ పార్టీలో ఉన్నా కూడా ఆయన వెంట మేము ఉంటామని నియోజకవర్గ ప్రజలు ముక్తకంఠంతో మైనంపల్లి హనుమంతరావును ఎన్నికల్లో భారీ మెజార్టీతో



గెలిపిస్తామని బీఆర్ఎస్ పార్టీకి ఓటమి తప్పదని మల్కాజిగిరి ప్రజలు గుసగుసలు పెడుతున్నారు.

### మామ చాటు అల్లుడుగా మర్రి..

కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అల్లుడు గానే మర్రి రాజశేఖర్ రెడ్డి పరిచయమని బీఆర్ఎస్ జండా ఎక్కడైనా పట్టిన దాఖలాలు లేవని ప్రజా సమస్యలను తీర్చిన వ్యక్తిగా ఎక్కడ అతని చూడలేదని డబ్బు బలం ఉన్న నేతగానే బీఆర్ఎస్ పార్టీ ఇక్కడ మైనంపల్లి ని ఓడ కొట్టాలన్న రాజకీయ ఎత్తుగడలతో ఓ బడా డబ్బున్న నేతను మల్కాజిగిరి కి పంపించి కానీ ప్రజా సేవకు పాటుపడే వ్యక్తి కాదని ప్రచారం జరుగుతోంది.

# సనత్‌నగర్‌లో ఓటమి దిశగా మంత్రి తలసాని.?

- జోరు మీదున్న కాంగ్రెస్ అభ్యర్థి డా.కోట నీలిమ
- పదేళ్లు మంత్రిగా ఉన్న స్థానికంగా తీవ్ర వ్యతిరేకత
- నిరుత్సాహంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, మద్ధతుదారులు
- ఈసారి మహిళనే ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామంటున్న ప్రజలు



**సనత్ నగర్ (ప్రశ్న న్యూస్)** అవకాశవాద రాజకీయాలకు గ్రేటర్ హైదరాబాద్ లో కొంతమంది నాయకులు పెట్టింది పేరుగా మారారు. వాళ్లు చెప్పేది మాత్రం ప్రజాసేవ కానీ వాళ్లు అవకాశవాదానికి ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీని పొగడడం వాళ్ళ ప్రత్యేకత. ఓనమాలు నేర్చిన పార్టీని తిట్టే కుసంస్కారం ఉన్న నేతలు ఈరోజు మంత్రులుగా, ఎమ్మెల్యేలుగా చలామణి అవుతున్నారు. ఏ పార్టీలో ఉంటే ఆ పార్టీ ముఖ్యమంత్రిని దేవుడు అంటారు. పార్టీ మారడంతో ఆ దేవుడు కాస్త దయ్యం అంటారు ఇది వీళ్ళ సంస్కారం. వీళ్లు చేసేది ప్రజాసేవ వీళ్ళకే నీతి నిజాయితీ సంస్కారం అనే పదాలకు అర్థం కూడా తెలియదు అని ప్రజలు భావిస్తున్నారు.
సనత్ నగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఆపద్ధర్మ మత్స్యశాఖ, పశుసంవర్ధశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఓటమి దిశగా పయనిస్తున్నారు. ఈ మేరకు నియోజకవర్గంలో తీవ్ర వ్యతిరేకత ముటగట్టుకున్నారు. మరోవైపు కాంగ్రెస్ అభ్యర్థిగా డా.కోట నీలిమ జోరుగా ప్రచారం సాగిస్తున్నారు. దీంతో తలసాని గెలుపు అంత ఈజీ కాదని నియోజకవర్గంలో విస్తృతంగా చర్చ జరుగుతోంది.



### మంత్రి కేటీఆర్ ముందే గుండాయిజం, రౌడీయిజం..

మంత్రి తలసాని గుండాయిజం, రౌడీయిజం చేస్తారని, గత పదేళ్లుగా పార్టీ క్యాడర్ ను సైతం పట్టించుకోలేదని తీవ్ర అసంతృప్తి ఉంది. ఓ వైపు పార్టీ కార్యకర్తలపైనే వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలోనే చైర్మన్ పై దాడి చేయడం తలసాని జులుం ప్రదర్శిస్తారని, ఇంక మరోసారి ఈయన గెలుపొందితే ప్రజల సంగతి ఏంటని జనం ఆందోళన చెందుతున్నారు. ఈ క్రమంలోనే విద్యావంతురాలైన మహిళ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నియోజకవర్గ ప్రజలకు ఆశాదీపంలాగా వచ్చారని ప్రజలు ఆలోచిస్తున్నట్లు సమాచారం. ఈసారి సనత్?నగర్ లో

### నారాజైన సనత్ నగర్ జనం..

మంత్రి తలసాని ఒంటెద్దు పోకడల మనిషని, నియోజకవర్గంలో ప్రజల మాటను పట్టించుకోడని బస్తీ వాసులు మొరపెట్టుకుంటున్నారు. ఏదైనా సమస్య మీద వెళ్తే ఎదురు ప్రశ్నలు వేస్తారనే పేరు తలసానికి ఉంది. సమస్యను వినకుండానే ప్రజలను వాళ్ల నాయకులు సిబ్బంది అబ్బాయికి పంపించి వేయడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.రోడ్లు, డ్రైనేజీ, కరెంట్ సమస్యలు, రేషన్ కార్డు సమస్యలు ఎదున్నా అసలు పట్టించుకోరని, కేవలం రాజకీయాలు, ప్రెస్ మీట్లు, పార్టీ ఆఫీసుల్లో మంత్రులతో కలిసి మీడియా సమావేశాల్లో మాత్రమే ఇంటెరెస్ట్ చూపిస్తారని అపఖ్యాతి పాలయ్యారు.ప్రజలను బయపెట్టి ప్రశ్నించకుండా చేయడంలో మంత్రి తలసానిది అందేవేసిన చెయ్యి అని నియోజకవర్గ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అందుకే ఈసారి మహిళనే తమ ప్రజా ప్రతినిధిగా, ఎమ్మెల్యేగా ఎన్నుకుంటామని సనత్ నగర్ వాసులు ముక్తకంఠంతో స్పష్టం చేస్తుండటం విశేషం.

### డబుల్ బెడ్ రూం ఇళ్లలో మంత్రి ఫెయిల్..

నియోజకవర్గంలో చాలా మందికి రెండు పడకల గది ఇళ్లను ఇస్తానని వేలాదికి ఆశపెట్టిన మంత్రి తలసాని, పట్టుకుని వందలాది మందికి కూడా ఇవ్వలేదని నియోజకవర్గంలో తీవ్ర ఆగ్రహ జ్వాలలు రేగుతున్నాయి.

మరోవైపు దళిత బంధును అనునూయులకే కట్టబెట్టారని, అర్హులైన ప్రజలకు ఇవ్వలేదని ఇటు ఎస్సీలు తీవ్రంగా మండిపడుతున్నారని తెలుస్తోంది. ఇక బీసీ బంధులోనూ బీసీ కులాలకు అన్యాయం జరిగిందని అంటున్నారు.

పట్టుమని వారం రోజుల గడువు కూడా ఇవ్వలేదని, వేలాది సంఖ్యలో లబ్ధిదారులు అసలు దరఖాస్తు చేయకుండానే గడువు తీరిపోయిందని ఆందోళన చెందుతున్నారు. ఇక కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి స్కీములను ఆశించిన మేర ఇవ్వలేకపోయారనే అపవాదును ముటగట్టుకుంటున్నారు. కంటోన్మెంట్ నియోజకవర్గ ఇన్చార్జిగా పూర్తిగా విఫలం చెందారని దీంతో ఈసారి తలసానికి ఓటమి తప్పదనే టాక్ నియోజకవర్గంలో కొనసాగుతున్నట్లు సమాచారం.

## పైరవీలు చేసి టికెట్ తెచ్చుకున్న అపోహలు ఎవరు నమ్మకండి

**- శేరిలింగంపల్లి కాంగ్రెస్ అభ్యర్థి జగదీశ్వర్ గౌడ్**
**- హైదరాబాద్ పొలిమేరలు దాటకుండా నా పనితీరునుపై కాంగ్రెస్ టికెట్ వచ్చింది**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** శేర్లింగంపల్లి మియాపూర్ లో కార్యకర్తల సమావేశంలో అభ్యర్థి జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ తాను లాయర్ గా జీవితాన్ని కొనసాగిస్తున్న సమయంలో ఒక యూత్ అసోసియేషన్ ఏర్పాటు చేసి ప్రజలకు చేరువయ్యాను. అనుహింగా రాజకీయాలకు రావడం మూడుసార్లు కార్పొరేటర్ గా గెలుపొందడం మా సతీమణి రెండుసార్లు కార్పొరేట్ గా గెలవడం ప్రజలకు మరింత దగ్గర కావడం జరిగింది. ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావిస్తూ నిత్యం వారి కోసమే శ్రమించే గుణం ఆ భగవంతుడు నాకు కలిగించాడు. కుల మతాలకు అతీతంగా నేను శేరిలింగంపల్లిలోని ప్రతి ఒక్కరికి తన వంతు సహాయ సహకారాలు అందించేందుకు ఎప్పుడు ముందుంటానని చెప్తున్నాను. 15 సంవత్సరాలుగా ప్రజా జీవితంలో ఉన్న నా అభిమానులు కార్యకర్తలు ఎక్కడ ఎలాంటి తప్పులు చేయకుండా నాకు మంచి పేరు రావడంలో వాళ్ళు కృషి చేశారని అన్నారు. రెండు మూడు నెలల క్రితంవరకు తనకు పార్టీ మారాలని కానీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలవాలని కానీ అనుకోలేదని ఆయన అన్నారు. చాలామంది అభిమానులు నన్ను తప్పకుండా ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలవాలని కోరినప్పటికీ 2028లో తాను బరిలో ఉంటానని శ్రేయోభిలాషులతో తెలిపానని ఆయన అన్నారు. పార్లమెంటులో మహిళా బిల్లు రావడం వలన మా స్నేహితులు తన వెంట నడిచే కార్యకర్తలు కుటుంబ సభ్యులు సహకారంతో కాంగ్రెస్ పార్టీ నుండి టికెట్ తెచ్చుకోవడం జరిగింది. నన్నువిమర్శించే వారిని నేను తిరిగి విమర్శించను అది నా స్వభావం, సమయం తక్కువ ఉన్నందువల్ల ప్రతి ఒక్కరు నా గురించి ఆలోచించి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరుతున్నాను. మీ రుణం తీర్చుకునే అవకాశం కలిగించాలని కోరుతున్నాను. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఎన్నికల్లో పోటీకి టీడీపీ దూరం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీపై టీడీపీ స్పష్టత ఇచ్చింది. పోటీకి దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నట్టు ప్రకటించింది. పేరుకే పోటీ చేయడం కంటే దూరంగా ఉండడమే ఉత్తమమని ఆ పార్టీ నిర్ణయించుకుంది. ఈ మేరకు టీడీపీ తెలంగాణ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్‌కు అధినేత చంద్రబాబు సూచించినట్టు రిపోర్టులు పేర్కొంటున్నాయి. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు అరెస్టు, జైలులో ఉన్న పరిస్థితుల్లో తెలంగాణ ఎన్నికలపై దృష్టి సారించలేమని ఆ పార్టీ భావించింది.
శనివారం రాజమండ్రి సెంట్రల్ జైలులో ములాఖత్ సందర్భంగా కాసానికి చంద్రబాబు సూచించారు. చంద్రబాబుతో కాసాని ములాఖత్‌లో దీనిపై నిర్ణయం తీసుకున్నారని తెలుస్తోంది. తెలంగాణ ఎన్నికల్లో పోటీ చేయాలని భావిస్తున్నట్టు కాసాని కోరగా.. ఇప్పుడున్న పరిస్థితుల్లో తెలంగాణపై దృష్టిసారించలేదని చంద్రబాబు చెప్పినట్టుగా తెలుస్తోంది. ఏపీ ఎన్నికల్లో పోరాడి విజయం సాధిస్తే తెలంగాణలో కూడా పార్టీ సులభంగా బలపడుతుందని చంద్రబాబు సూచించారు. తెలంగాణ ఎన్నికల్లో ఆశించిన ఫలితాలు రాకుంటే బాధపడాల్సి ఉంటుందని, ఇప్పటికైతే పోటీ కష్టమని అనిపిస్తోందని కాసాని జ్ఞానేశ్వర్‌కు సర్దిచెప్పినట్లు తెలిసింది. బరిలో దిగితే పూర్తి స్థాయిలో యుద్ధం చేయాలని, ప్రస్తుతం ఎలాంటి పరిస్థితుల్లో ఉన్నామో చూస్తున్నారు కదా అని సర్దిచెప్పినట్టు సమాచారం.

## రేవంత్ రెడ్డే సీఎం అని డీకే శివకుమార్ ఎక్కడా అనలేదు: కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** మునుపటితో పోల్చితే ఈసారి ఎన్నికల వేళ తెలంగాణ కాంగ్రెస్ లో నవ్యోత్సాహం తొణికిసలాడుతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచేది తామేనని కాంగ్రెస్ నేతలు ఢంకా బజాయిస్తున్నారు. అంతేకాదు, కాంగ్రెస్ గెలిస్తే సీఎం ఎవరన్నదానిపైనా ఇప్పటినుంచే చర్చ జరుగుతోంది. రేవంత్ రెడ్డే సీఎం అని డీకే శివకుమార్ తన ప్రసంగంలో పేర్కొన్నట్టు వార్తలు వస్తున్నాయి. దీనిపై ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆసక్తికరంగా స్పందించారు. రేవంత్ రెడ్డే ముఖ్యమంత్రి అని డీకే శివకుమార్ ఎక్కడా అనలేదని, కానీ ఆయన ప్రసంగాన్ని అనువదించిన పరిగి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రామ్మోహన్ రెడ్డి అత్యుత్సాహం చూపించారని వివరణ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీలో ప్రతి ఎమ్మెల్యే ఒక సీఎం అభ్యర్థేనని కోమటిరెడ్డి అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ గెలిస్తే సీఎం ఎవరన్నది పార్టీ హైకమాండ్ చూసుకుంటుందని, ప్రస్తుతానికి రాష్ట్రంలో కాంగ్రెస్ గెలిచి అధికారంలోకి రావడమే తమ లక్ష్యమని వివరించారు. నవంబరు 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ సునామీ సృష్టించడం ఖాయమని కోమటిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గరిష్ఠంగా 80 స్థానాల వరకు వస్తాయని అన్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588